60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

జమీన్ రైతు

ESTD. 1930
Regd No. H. NL.18
సంపుటి 60 సంచిక 44
3-11-1989
నెల్లూరు
శుక్రవారం
14 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్ * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

టిక్కెట్లుకూడా అమ్ముకున్నారట!

చెన్నారెడ్డికి దేహశుద్ధి



ఎంతతిన్నా అరిగించుకునే పయసా మీది!

అర్ధశతాబ్ది రాజకీయ జీవితంలో ఎన్నడూ ఎరుగని పరాభవం జరిగింది, పిసిసి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి! టిక్కెట్ల పంపకం విషయంలో తమకు జరిగిన అన్యాయానికి ఆగ్రహోదగ్రులైన యువకులు కొందరు 2 తేది ఉదయం ఆయన్ను, ఆయన ఇంటిలోనే చుట్టుముట్టి దేహశుద్ధిచేశారు. సెక్యూరిటీ గార్డులను, సిబ్బందిని రక్షణకు రానివ్వకుండా వందలసంఖ్యలో కార్యకర్తలు గదిలోచేరి, చెన్నారెడ్డిని తమ మధ్యకు లాక్కొని, తలాఒక దెబ్బవేశారట. ముసలిప్రాణం గిలగిలలాడి పోయిందట. అంతకుముందు దాదాపు రెండు గంటలసేపు చెన్నారెడ్డిని ఈ కార్యకర్తలు దూషించినతీరు, వాడిన పదజాలం కూడా ఆయన్ను మానసికంగా క్రుంగదీసివుంటుంది.

కాంగ్రెస్ టిక్కెట్ల పంపకంలో పిసిసి అనుసరించిన అవకతవక విధానాలకు పరాకాష్ఠ ఈ ఉదంతం. చెన్నారెడ్డిగారు ఏ దుర్ముహూర్తంలో పిసిసినేత అయ్యారో తెలియదు కాని, ఆనాటినుంచి కాంగ్రెస్‌కు దుర్దినాలు ప్రారంభమయ్యాయనుకోవాలి. విజయవాడ మోహనరంగా హత్యానంతర పరిణామాలు, హైకోర్టు తీర్పు, పోలీసుల తిరుగుబాటు, ఆర్థికంగా దివాలాస్థితి వంటి వాటివల్ల రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంపట్ల జనం విరక్తులై కాంగ్రెస్‌కు అనుకూలవాతావరణం ఏర్పడుతున్న సమయంలో పిసిసి సారథ్యం స్వీకరించడం, కాంగ్రెస్ వాదుల ఖర్మకాలి ఎన్నికలొచ్చిపడటంతో చెన్నారెడ్డి పని తాతే బూతెలబుద్ధిలో పడ్డట్లయింది. పిసిసి నేత కాగానే ఆయన తన ముఠాను పెంచుకోవడంకోసం తెలుగుదేశం చేతిలో అష్టకష్టాలనుభవించిన కాంగ్రెస్ వాదులను ఏడ్పించుకతినడం మొదలుపెట్టాడు.

టిక్కెట్ల పంపకంలోనూ చెన్నారెడ్డి విపరీతమైన వైఖరి నవలంబించాడు. పార్టీ గెలుపుకు ఆయన ప్రాధాన్యతనివ్వలేదు. చెన్నారెడ్డి, పురుషోత్తమరెడ్డి, మాదాసు గంగాధరం ముగ్గురూ కలిసి ఢిల్లీలో కాంగ్రెస్ టిక్కెట్లు కోరేవారినుంచి లక్షలకు లక్షలు ముడుపులు వసూలు చేశారట. ఢిల్లీ హోటల్ గదులలో ఆ నాలుగు రోజులలో రెండుమూడు కోట్ల రూపాయలు చేతులు మారాయని వినికిడి. కోస్తా, తెలంగాణా జిల్లాలలో ఈ లాదాం వ్యవహారం జోరుగా జరిగిందట.

కేవలం టిక్కెట్లు అమ్ముకోవడమే కాదు-చెన్నారెడ్డిగారు పంపకంలోకూడా పలు గోల్మాల్సు చేశారు. ఢిల్లీలో రాజీవ్ గాంధీ ఆమోదించిన పేర్లను హైదరాబాదులో మార్చిపారేశారట. తనకు విరోధులనుకొన్నవారిని, పార్టీ గెలుపుకూడా చూడకుండా తొక్కిపారేశారట.

ఎన్.ఎస్.యు.ఐ సుధాకరరెడ్డి టిక్కెట్ విషయంలో చేసిన కుతంత్రం అంతింత కాదు; కేశవరావు, మాణిక్యరావు వంటి అసమ్మతివాదులకు ఎక్కడా అవకాశం ఇవ్వలేదు. మాణిక్యరావు పేరు ఢిల్లీ పెద్దలు వ్రాస్తే దాన్ని కొట్టిపారేసి తన బంధువైన లక్ష్మీరెడ్డి పేరు వ్రాశాడు. సనత్‌నగర్‌లో కేంద్రనాయకులు పి.ఎల్

—కొరవ 8వ పేజీలో

నంగినంగిమాటలుచెప్పడు-నయవంచనచేయలేడు!



కోవూరు నియోజకవర్గం
తెలుగుదేశం అభ్యర్థి
బెజవాడ పాపిరెడ్డి



నియోజకవర్గం ప్రతిష్ట
రాష్ట్రంలోనే పెంచే ప్రతినిధి
మన పాపిరెడ్డి!



పాపిరెడ్డికే ఓటెందుకు వేయాలి?

ఓట్లకోసం ఎందరెందరో వస్తున్నప్పుడు
పాపన్నకే ఓటెందుకు వేయాలన్నది మంచిప్రశ్నే!

ఆయన నంగినంగిమాటలు చెప్పలేడు
పంగిపంగి దండాలు పెట్టలేడు
మాటలమాయల గారడీ చేయలేడు
అరచేతిలో వైకుంఠం చూపలేడు
పొడి ఇసుకతో ఇల్లు కట్టించి ఇవ్వలేడు
నయవంచన చేయడం ఆయన చేతకాదు
నమ్మించి గొంతుకోయడం ఆయన తత్వంకాదు
ఉద్యమానికొక ఊరిలో ఇల్లు కట్టించలేదు
క్రాంతి పథకాలలో కోట్లార్జించలేదు
మంత్రులుగా మూటలు కట్టుకోలేదు

ఈ అర్హతలేవీ ఆయనకు లేవు.

ఆయనకున్న అర్హతలల్లా-

ఉన్న మాట ముఖాన చెప్పడం
నిజాన్ని నిర్భయంగా పల్కడం
నిప్పువంటి నిజాయితీతో బ్రతకడం
ప్రజల కష్టాలు అర్థంచేసుకోవడం
ప్రజలమేలు ఎల్లవేళలా కోరడం
పదిమందికి మంచి తలపెట్టడం
నలుగురికి తలలో నాల్కలా మెలగడం

పచ్చికలోదాగిన పాముల్లాంటి వాళ్లను
పక్కన తెచ్చిపెట్టుకుంటామంటే, పేచీలేదు;
ప్రజాజీవితంలో స్వచ్ఛత కావాలంటేమాత్రం
పాపన్నకు ఓటేయడం మన కర్తవ్యం!

-కోవూరు ఓటర్లు

జమీన్‌రైతు

న్యాయంగా జరుగుతాయా?

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు అన్నిపార్టీలూ సమాయత్త మైనాయి. తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్. టి. రామారావు ఈసారి కూడా ప్రతిపక్ష పార్టీలనుంచివచ్చిన వారికి టిక్కెట్లు ఎరవేసిరి, తన పేరట్లో కట్టేసుకున్నారు; ఎన్నికల్లో తన గెలుపుకు, తద్వారా కాంగ్రెస్ పతనానికి ఎన్ని మార్గాలున్నాయో, అన్ని దార్లూ తొక్కుతున్నారు; ఎవరితోనైనా రాజీ పడుతున్నారు; తమ అభ్యర్థులకు సర్వోన్నతులూ సమకూరుస్తున్నారు; డబ్బు గుమ్మరిస్తున్నారు.

కడపలో డాక్టర్ ఎం. వి. రమణారెడ్డికి టిక్కెట్ ఇవ్వడం, విజయవాడలో దేవినేని నెహ్రూను పెరోల్‌పై విడుదలచేసి ఎన్నికల్లో పోటీ చేయించడంవంటి సంఘటనలు ఎన్టీఆర్ ఆరాటానికి అద్దం పడుతున్నాయి. ఏమిచేసి అయినాసరే, అధికారంలోకి రావాలన్న తపనను ఎత్తిచూపుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరమైన వైఖరి. ఎన్టీఆర్ ఏడేళ్ల పాలనచూసిన తర్వాత, ఈ వైఖరిని గమనిస్తే ఆయన ప్రభుత్వ నిర్వహణలో ఎన్నికలు న్యాయంగా జరుగుతాయా అన్న ఆందోళన కల్గుతున్నది. అధికార యంత్రాంగాన్ని తనపార్టీ వ్యవస్థ క్రింద మార్చిన ఘనుడు ఆయన; పోలీసులను పార్టీ గూండాలుగా వాడుకొంటున్నారని పోలీసు ఉద్యోగుల సంఘం నాయకులే బహిరంగంగా ఆరోపించారు

ఇంకొక ప్రక్క ఎన్నికల సమయంలోనూ సంక్షేమ పథకాల ప్రకటనలు గుప్పిస్తున్నారు. పత్రికలలో ప్రభుత్వఖర్చుతో తన ఫోటోలు ప్రచురిస్తున్నారు. పోలీసు ఇంటలిజెన్సు వ్యవస్థ మొత్తం అభ్యర్థుల ఎంపిక, ప్రచారవ్యూహాలు పన్నడంలో నిమగ్నమైపోయింది. నామినేషన్లనాడే తెలుగుదేశం అభ్యర్థులు హింసకు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. హత్యలు, పోలీసు కాల్పులు జరిగాయి.

ఈ పరిస్థితులలో ఎన్టీఆర్ ప్రభుత్వం ఎన్నికలను న్యాయంగా జరిపిస్తుందని ఆశించడం దురాశే అవుతుంది. తెలుగుదేశం గెలుపు కోసం సర్వశక్తులతోపాటు, ప్రభుత్వ యంత్రాంగాన్ని, పోలీసులను కూడా పణంగా ఒడ్డే ప్రమాదం స్పష్టంగా కన్పిస్తున్నది. దౌర్జన్యాలు, రిగ్గింగువంటి హింసాత్మక సంఘటనలలో కాంగ్రెస్ పార్టీకి రక్షణ లభించడం దుర్లభమనిపిస్తున్నది.

కేంద్రప్రభుత్వం ఈ ప్రమాదాన్ని పసిగట్టి, ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే కాంగ్రెస్‌కు సర్వనాశనం తప్పదు. ప్రతి నియోజకవర్గంలో- కనీసం పార్లమెంట్ నియోజకవర్గానికి ఒకరి లెక్కనైనా కేంద్రపరిశీలకుల నియామకం జరగాలి; వారు పత్రికలకు, ప్రలోభాలకు లొంగని నిష్పక్షపాత అధికారులై వుండాలి. ముఖ్యంగా పోలీసులపై నిఘావేసి, ఎన్నికల ఫిర్యాదులు న్యాయంగా పరిష్కారమయ్యేట్లు చూడాలి

గత అనుభవాల దృష్ట్యా ఈమాత్రం ముందు జాగ్రత్త అవసరం. విశాఖపట్నం మేయర్ ఎన్నికలో అధికారులు ఎంత అన్యాయంగా ప్రవర్తించిందీ మనకు తెలుసు; గుంటూరు జిల్లాప్రజాపరిషత్ ఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి గెల్చినట్లు ప్రకటించమని కలెక్టర్‌పై, ఆనాటి మంత్రి శ్రీ కోడెల శివప్రసాద్ ఎంత ఒత్తిడి తెచ్చిందీ మనకు తెలుసు. అప్పటికప్పుడు 50 లక్షల రూపాయల నగదు ముట్టచెప్తామనికూడా ఆశ పెట్టారు; బెదిరించారు. ఆ అధికారి నిజాయితీపరుడు, ధైర్యవంతుడు కావడంవల్ల వారి ఆటలు సాగలేదు; లేకుంటే ఎంత అనర్థం జరిగివుండేదో ఊహకందని విషయం.

విచారకరమైన విషయమేమిటంటే గెలుపుకోసం తెలుగుదేశం అడ్డమైన గడ్డి కరవడానికి సిద్ధపడుతుంటే, కాంగ్రెస్‌వాదులు తమలో తాము తన్నుకుంటున్నారు; అల్లరిచిల్లర పనులుచేసి వీధిన పడుతున్నారు; ప్రజల ఎదుట మరింత చులకనైపోతున్నారు. అవతల అరెకు పార్టీలవారు సీట్ల సర్దుబాటును ప్రశాంతంగా జరుపుకుంటే, కాంగ్రెస్ ఒక్కపార్టీయైనా కూడా టిక్కెట్ల పంపకంలో బొక్కాలు చించుకునే పరిస్థితి తెచ్చుకున్నది

ప్రధాని రాజీవ్‌గాంధీకూడా ఈ విషయంలో రాష్ట్ర నాయకులను మందలించినట్లు కన్పడలేదు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్ పతనానికి చిట్టచివరి అవకాశం; దీన్ని చేజేతులా పాడుచేసుకుంటే, నామరూపాలుకూడా వుండవు. అధికారంలోకి రాకముందే నాయకులు కుమ్ములాడుకుంటే, ప్రజలు కాంగ్రెస్‌పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేసేస్తారు.



3-11-1939
16 పేజీలు అణా

జిల్లాబోర్డు ప్రెసిడెంటు ఎలెక్షన్

నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు ఎలెక్షన్ 17-11-39 తేది ఉదయం 10 గంటలకును వైసు ప్రెసిడెంటు ఎలెక్షన్ సా॥ 3 గం॥ కు జరుగును.

నెల్లూరు దశరా కొట్లాటలు
శాంతి పరిస్థితులు

అంగళ్ళు పెట్టున్నారుగాని చాల మంది అప్రమానంతోనే మూసివేస్తున్నారు. సినిమాలు జరుగుతున్నాయి. గాని, ప్రేక్షకులు చాలా తక్కువగా నున్నారు. అస్తమానమయిన తర్వాత రోడ్లలో రాకపోకలు ఇంకను చాలా తక్కువగానే వున్నది. ప్రజల్లో భీతి ఇంకను పూర్తిగా తొలగలేదనే ఇందువల్ల చెప్పవచ్చును. పోలీసువారు రేయింబవళ్ళు బస్సులలోను, కాలిబడిగను, టౌనంతయు కావలా కాస్తున్నారు. ఈ వారంలో ఎక్కడా యేలాటి గలాటాలు లేవు. ఇంటూపు రిజర్వు పోలీసులచేత ఉంచబడియున్నది.

ప్రెసిడెంటు ఎలెక్షన్
-విచిత్రగుప్తుడు

"జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా వకీళ్ళు పనికిరారు" అని మా లు రెడ్డి మంత్రివర్యులు దశరథరామిరెడ్డిగారు ప్రెసిడెంటుగా వుండరాదనేదానికి వారి కారణాలు చూపాయంటు బొబ్బిలింది. స్థానిక పాలన మంత్రి శ్రీ గోపాలురెడ్డిగారు చెన్నపురి లా కళాశాల విద్యార్థులకు ఉపన్యసిస్తూ వకీళ్ళు జిల్లాబోర్డు ప్రెసిడెంట్లుగా ఉండరాదని చెప్పినదానిని ఈ క్రింద చదువండి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

"20 సంవత్సరాలక్రిందట లాయర్లే దేశంలో అన్ని విషయాల్లో పలుకుబడి గలిగి, నాయకులై వుంటుండేవారు. ఈనాడు 24 జిల్లాబోర్డు అధ్యక్షులలో ఇద్దరు మాత్రమే వకీళ్ళు. ఒకప్పుడు బహుశా ప్రతి జిల్లాబోర్డు అధ్యక్షుడూ న్యాయవాదిగా వుండేవాడు. ఇప్పుడు జిల్లాబోర్డుసంఘాధిపత్యంగూడా వకీళ్ళ చేతుల్లోలేదు. వకీళ్ళ చేతుల్లో నుంచి నాయకత్వం తొలగిపోయింది..."లా" చదువని జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు అనేక మంది దక్షంగా పరిపాలన సాగిస్తున్నారు. ఎల్లప్పుడూ కోర్టుమీదా, కేసుల మీద ధ్యాస వుంచవలసిన వకీళ్ళు అహోరాత్రులు ప్రజా సేవయందు నిమగ్నులు కాజాలనందువల్ల బోర్డు ప్రెసిడెంట్లు మొదలైన పనులకు లాయరు కానివారే నిలబడగలరని చెప్పవచ్చును".

నిన్నటిదాక జిల్లాబోర్డు మీద పరిపాలనచేసి నేమంత్రి గోపాలరెడ్డిగారు వకీళ్ళు జిల్లాబోర్డు ప్రెసిడెంట్లుగా ఉండగూడదన్నారంటే వకీలగారుండే దశయ్యగూడా ఉండకూడదని అర్థమే కదా!—

సింహపురి ఎడిటరుకు కలెక్టరు జాబు

తే 28-10-39 ది సింహపురి పత్రికలో జిల్లా అధికారుల ప్రవర్తన గురించి గావించబడిన విమర్శలను గురించి మద్రాసు ప్రభుత్వం వారికి వ్రాయుటకు ముందుగా, పత్రికలో ప్రకటింపబడిన వ్యాసంలో విషయాలు ఎడిటరుకు స్వయంగా తెలుస్తున్నాయనియు వ్యాసంలోని విషయాలకు పూర్తి బాధ్యత వహించునాయనియు, జిల్లా మేజిస్ట్రేటుగారు తెలుసుకొనగోరుచున్నారు గాన ఈ విషయమై తెలుపవలసినదిగ పత్రికా సంపాదకులగు శ్రీ పాటూరు సుబ్బరామయ్యగారికి జిల్లా మేజిస్ట్రేటుగారొక లేఖను 31 తేది పంపిరి.

కమ్యూనిస్టులు ఆలోచించాలి!

కమ్యూనిస్టు అన్నవారు, ఏ విషయాన్నయినా, ఏ సమస్యనైనా వర్గదృష్టితోనే పరిశీలించాలి; సిద్ధాంతపరమైన అవగాహనతోనే, ఆ పరిధిలోనే ప్రవర్తించాలి. కేంద్రంలో కమ్యూనిస్టుపార్టీ పరిపాలన కాని, వారు నిర్ణయాత్మక శక్తిగా వుండే పరిస్థితికాని దాపరిస్తే అందరూ సంతోషిస్తాము. కానీ ఆ పరిస్థితి ఏర్పడనప్పుడు కమ్యూనిస్టుపార్టీలు, కేంద్రంలో ఏతరహా ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలి?

కేంద్రం పత్యక్ష; ఆలీన విధానం, విదేశాంగ విధానం తొత్తువిధానాలు; హిట్లరు ఆదర్శనాయకుడు, రాజీవ్‌గాంధీ చైనా దేశానికి విహార యాత్రకు వెళ్ళాడు అని మాట్లాడేవారు కేంద్రంలో పెత్తనానికి రావాలనడం సబబా? డిజెల్ సమస్యపై కూడా సదస్సులు జరిపే మతతత్వపార్టీ బి.జె.పి. బలపడేందుకు కమ్యూనిస్టులు ప్రతిపక్షంతో పొత్తుపెట్టుకోవడంసమంజసమా? దేశసమగ్రతను, సార్వభౌమాధికారాన్ని మంటకలిపి, విదేశీశక్తులతో నిత్య సంబంధాలు కొనసాగించేవారిని కేంద్రంలో అధికారంలో ప్రతిష్టించాలా?

లేక, సోషలిస్టుదేశాలతో మైత్రిపాటిస్తూ ప్రపంచశాంతికి దోహదపడుతూ, అగ్రరాజ్యాల పెత్తనాన్ని విరోధిస్తూ వున్న వారికి చేయూత నందించాలా? భారత దేశంలో సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వమేర్పడితే తొలిదాడి కమ్యూనిస్టులపైనేనని మరవకూడదు! కమ్యూనిస్టు పార్టీలలోని సామాన్యసభ్యులైనా ఈ విషయాలు ఆలోచించి తగునిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాము.

—బి. రమణారెడ్డి, కె. రమణమూర్తి, కె. నాగరాజు,
గూడూరు ఎన్. వనజ.

రామశిలలపై రక్తం

రామజన్మభూమి వివాదంపై జమీన్ రైతు నిర్మొగమాటపు వ్యాఖ్యలు అభినందనీయమైనవి. ఈవిషయంలో విశ్వహిందూ



పరిషత్ ప్రవర్తనను అయోధ్యనగరవాసులే ఖండిస్తున్నారు. అక్కడి సరయూ దేవాలయ ప్రధాన అర్చకుడు "ఇప్పటికే ఇక్కడున్న నాలుగువేల దేవాలయాలు రామునికోసం ప్రతిష్టించినవే; ఇప్పుడింకొకటి కట్టినందువల్ల ఒరిగేదేమీ వుండదు. మేము విశ్వహిందూపరిషత్ శిలాన్యాస కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నాము" అని ప్రకటించారు.

-కారక 6వ పేజీలో

అన్ని జాగ్రత్తలూ తీసుకుంటే లాభాన్నిచ్చే తోట-అరటి!

అరటిపిల్ల పాయాపయోగమైన అన్ని రకాల నేలలలోనూ సాగుచేయవచ్చు. సారవంతమైన, మురుగునీటి పారుదల సదుపాయం కలిగిన నేలలోతు నీటిసంబం 0.75 మెంటి మీటర్లు తక్కువకాకుండ, ఉదజని సూచిక 6.5 నుండి 7.5 కలిగిన ఒండ్రు, పాటి నేలవి, ఎర్రగరపు నేలలు శ్రేష్టమైనవి. భూగర్భనీటిమట్టం కనీసం ఒకమీటరు క్రింద వుండాలి. చవుడునేలలు, రాతినేలలు మున్నీ- ఎక్కువ క్షారం కలిగిన నేలలు అరటి సాగుకు అనుకూలించవు.

రకాలు : మనరాష్ట్రంలో వివిధప్రాంతాలలో వివిధ రకాలు సాగు చేయబడుతున్నాయి. వీటిలో ముఖ్యమైనవి :

కర్పూర చక్కెర కేళి

ఈ రకం ఆకుపచ్చ, పనామాతెగుళ్ళు, సిగటోకవ్యాధిని తట్టుకోగలుగుతుంది. గెలలో కాయలు దగ్గరదగ్గరగా నిండుగా వుంటాయి. సగటున 10-12 హస్తాలతో 150 నుండి 160 కాయలుగలిగి 10 నుండి 15 కిలోల బరువు తూగుతుంది.

తెల్ల చక్కెర కేళి

ఈ రకం సర్కారుజిల్లాలలో ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో అధికంగా సాగుచేయబడుతున్నది. మంచి రుచి కలిగి వుండటంవల్ల ఈరకానికి అధిక ధర పలుకుతుంది. గెలలు సగటున 5-6 హస్తాలతో 60 నుండి 70 పండ్లు కలిగి 6 నుండి 8 కిలోల బరువు తూగుతాయి.

పెద్ద పచ్చ అరటి

దీనిని రోబస్టా అనికూడా అంటారు. ఈ రకం రాయలసీమలో ఎక్కువగా సాగు చేస్తారు. ఈ రకం పొడవుగానూ, పొట్టిగానూ లేకుండా మధ్యస్థంగా వుంటుంది. పనామా తెగులుసోకదు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సాగుకు అనుకూలమైనరకం. గెల సగటున 9-10 హస్తాలతో 130 నుండి 150 కాయలు కలిగి 20 కిలోల బరువు తూగుతుంది.

—రైతులోకం—
డాక్టర్ ఎస్ ఈశ్వరరెడ్డి
పి. వీరన్న గౌడ్
వ్యవసాయ కళాశాల,
రాజేంద్రనగర్.

పొట్టి పచ్చ అరటి

దీనినే బస్రాయి, చిన్న పచ్చ అరటి, వామనకేళి, భూషావళి, డ్వార్ఫ్ కావెండిష్ అనికూడా పిలుస్తారు. ఈ రకం చెట్టు పొట్టిగా వుండి గాలులకు తట్టుకొని పడిపోకుండా వుంటుంది. పనామా తెగులు సోకదు. ఈ రకం గెలలు 8-10 హస్తాలతో 120-180 పండ్లు కలిగి 12-15 కిలోల బరువు కలిగివుంటాయి.

అమృతపాణి

ఈ రకం కర్పూర చక్కెర కేళి, రోబస్టాలకన్న మేలైనది. పండ్లు కర్పూరరకంకన్న పెద్దవిగానూ, గుండ్రంగానూ వుంటాయి. ఈ రకం పనామా తెగులుకు తేలికగా లొంగిపోవుటచే అతి తక్కువ విస్తీర్ణంలో సాగుచేయబడుతున్నది. గెలలు 8-10 హస్తాలతో 80 నుండి 100 పండ్లు కలిగి, 18-20 కిలోల బరువు వుంటాయి.

కూర అరటి

కూర అరటి రెండురకాలు. 1. బొంత అరటి, 2. ఏనుగుబొంత. ఈ రకాల్ని ముఖ్యంగా కూరగా మాత్రమే వాడుతారు.

బొంత

కాయలుఆకుపచ్చగానూ, పెద్దవిగానూ వుంటాయి. అరటి పువ్వునుకూడ కూరకు వాడుతారు. గెలలు 5-6 హస్తాల్ని కలిగి, 70-80 పండ్లతో 12-15 కిలోల బరువుంటాయి. పనామాతెగులును తట్టుకోలేదు.

ఏనుగు బొంత

కూర రకాలలో ఇది మేలైనది. ఈ రకం కాయలు పెద్దవిగావుండి, మంచి నాణ్యత కలిగివుంటాయి. పువ్వునుకూడ కూరగా వాడుతారు. పనామా తెగులును తట్టుకోలేదు. గెలలు 6-7 హస్తాలతో 75 నుండి 100 కాయలుకలిగి 15 నుండి 20 కిలోల బరువుంటాయి.

సేద్యంచేసే పద్ధతి

దుక్కిచేయుట :

ఎంపికచేసికొన్న నేలను 3-4 సార్లు బాగాదున్ని గుల్లగాచేయాలి.

గుంటలు తీయుట :

అరటిపిలకను గుంటలుతీసి గుంటలలో నాటుతారు. ఎంపికచేసికొన్న రకాల్నిబట్టి దూరాన్ని నిర్ణయించుకొని గుంటలు త్రవ్వాలి. పొడవైన రకాలైన కర్పూర చక్కెరకేళి, కూర అరటులకు 2 మీటర్ల

—తరువాయి 8వ పేజీలో

కనులజూడని ఏనుగు

అనువాదము: 'రసిక్'
మూలం: John Godfrey Saxe (1816 - 1887)

భరతఖండమునందు పూర్వము
వాసముండిరి వ్యక్తులార్వురు.
జన్మనుండనే ఆ చులయ్యను
జ్ఞానదాహము వారికధికము.
ఎరుగగోరిరి రిలను సర్వము
కేవలము తమ స్పర్శతోడనె.
"ఏనుగేనుగు అనుచునందురు
ఏనుగంటే ఏమిటో" యని
తెలియగోరుచు బయలుదేరిరి
ఒక్కదినమున వారలార్వురు.

అందు ప్రథముడు వచ్చితడవెను
అంత పొడవున, యింత గట్టిగ
వున్న ఏనుగు స్థూలపార్శ్వము
పిదప పలికెను పెద్దయెలుగున
"ఓరిదేముర, ఏనుగంటే
ఏమిలేదుర, ఉత్త గోడర!"
ఏన్గు దొమ్ములు తడవిచూచుచు
పలికె రెండవవ్యక్తి యిట్టుల:
"తగులుచున్నది దేనికిదిగో
ఇంత గుండుగ ఇంత సున్నగ
ఇంత వాడిగ ఏమిటియ్యది?
తెలిసె, నాకిదె తేటపడినది
ఏన్గుగూర్చిన వింతయంతయు
ఏనుగంటే ఏమిలేదుర
ఏనుగంటే ఈటెకదరా!"
ఏన్గుతొండము తడవిచూచుచు
అనియె మూడవవ్యక్తి యీంతట
"ఏమిటియ్యది చేతనున్నది
కదలుచున్నది, జారుచున్నది?
ఏనుగంటే ఏమిటోయని
ఇన్నినాళ్ళు విస్తుపోతిని
ఏనుగంటే ఏమిలేదుర
ఏన్గు సర్పము వంటిదేరా!"
ఏన్గు కాళ్ళను తడవిచూచుచు
పలికె నాల్గవవ్యక్తి వెంటనె
"తెలిసె నాకీ దొడ్డజంతువు
దేనిపోలిక దేనిదినో
ఏనుగంటే ఏమిలేదుర
ఏన్గు వృక్షము వంటిదేరా!"
ఏన్గు చెవిపై తడవిచూచెడి
భాగ్యమబ్బిన పదవవాడు
పలుకదొడగెను దసలిసమ్మున
జ్ఞానసేత్రము విచ్చెనో యన.
"ఓసి ఇంతయా, ఇంతదేసి!
గుడ్డివాన్నైకూడ తెలిసెను!
ఇనుగా చెప్పెద నాలింపుడు
దమ్ములెవరికి మాడపలుకగ
ఏనుగంటే ఏమిలేదుర
ఏనుగంటే చేటకదరా!"
తనకుదక్కిన తోక తడవుచు
పలికె నారవవ్యక్తి భట్టున
"దుంపతెంచిన దిన్నినాళ్ళు
అరరె, ఏనుగు తాడుతేరా!
ఏనుగంటే ఏమిలేదుర
ఏనుగంటే తాడుకదరా!"

ఆ ప్రకారము అంధులార్వురు
బొబ్బలెట్టుచు జల్పకరచుచు
వాదమందున మునిగిపోయిరి
కలహకాండకు కాలుదువ్విరి
వారి వాదన, వారికలహము
సాగుచుండగ సాగె యుగములు
వారిలో ప్రతిఒక్క వ్యక్తియు
కొంత నిజమే పలుకుచుండెను
అయిన నార్వురు తప్పుత్రోవనె
నడచుచుండిరి, అదియె చిత్రము!

* * *

వివిధమతముల వ్యక్తులిట్లే
వాదులాడుట కలదు వసుధను
అర్థ కలహము లెన్నోకందిని
అర్థ వాదము లెన్నోవిందిని
అన్నిటా ప్రతిఒక్క వ్యక్తియు
ఎదుటివ్యక్తుల ఎరుకగూరిచి
ఎదుటివాదము సజబుగూరిచి
ఎరుగగించుక, అరయుచుండను
గొంతుచించుక ప్రేలుచుందును
"కనుల జూడని ఏన్గు" గూరిచి!

శ్మశానమైనా సరిగా పెట్టలేరా?

బోడిగాడితోటలోని హిందువుల శ్మశానం అధ్వాన్న పరిస్థితిగురించి శ్రీ కె రవికుమార్ రాలా ఆవేదనాపూరితంగా లేఖ వ్రాశాడు. పెన్నానది ప్రక్కనున్న ఈ స్మశానమొక్కటే టౌనంతటి జనాభాకూ ఆధారం. వేదాయపాళెంలో మనిషి చనిపోయినా ఇక్కడికుతెచ్చి పూడ్చాలి. కానీ ఆ స్మశానం పరమ గలీజుగా, ఘోరగా దుర్గంధంగావుంది. అన్ని ఎకరాలవిస్తీర్ణంలో ఎక్కడా గుడ్డిదీపంకూడాలేదు కాలిబాటలు సైతంలేవు. చీకటిపడినతర్వాత శవం మోసుకొనివచ్చేవారికి, దాన్ని పూడ్చేపనికి లభ్యమంత పని అవుతున్నది. ... గాఢాంధకారం. కాలుతీసి పెడితే కనుక్కున దిగబడే పల్లేరు కాయలు పొదలు. చుట్టుప్రక్కలవారందరికీ ఇదే బహిరంగ పాయిఖానా కావడంతో చీకట్లో కాళ్ళు గలీజైపోయి, దహనవాటికోసం ఏడ్చేదానికంటే అధికంగా మానసిక అశాంతి అనుభవించవలసివస్తున్నది.

ఇంత పెద్ద స్మశానంలో బొట్టు నీళ్ళు లేవు. నీళ్ళకోసం ఫర్లాంగు దూరం నడిచిపోయి తెచ్చుకోవాలి. ఎండా వానలకు రక్షణలేదు. జోరుగా వర్షం కురుస్తున్నా తడుస్తూ నిలబడాల్సిందే! తలదాచుకోను చిన్న రేకులషెడ్ కూడా కట్టి చలేదు. పూడ్చినశవాలను కుక్కలు,నక్కలు లోడుతున్నాయి. కాపలాకు మనుషులున్నారో లేరో మనకు తెలియదు. స్మశానం దీన పరిస్థితి చూస్తుంటే, మనకు ఆత్మీయులైన వారి శవాలను అక్కడపూడ్చి వారి ఆత్మలకు ఘోరకల్గిస్తున్నామేమోనన్పిస్తుంటుంది.

ఇదీ ఆ పాఠకుడి లేఖలోని తాపం. టౌనులోని ఇతర స్మశానాలు అన్నీ వసతులతో తీర్చిదిద్దినట్లు వున్నప్పుడు, ఇదొక్కటిమాత్రం ఇంతటి అనాథ బ్రతుకు బ్రతకవలసి రావడం దేనివల్ల? అంటాడా పాఠకుడు. మునిసిపల్ చేర్మన్, కమీషనరు ఒకసారి స్మశానానికి వెళ్ళి పరిస్థితి

—తరువాయి 8వ పేజీలో

ఈ డాక్టరమ్మే మన అభ్యర్థి- ఆత్మకూరువాసుల ఆశ్చర్యం!

[illegible]

కలెక్టర్ కార్యక్రమం

[illegible]

జిల్లావార్తలు

[illegible]

కోడూరులో పశువుల శాఖ అడిషనల్ డైరెక్టర్

[illegible]

తుమ్మగుంట అయ్యప్ప లక్షపూజ

[illegible]

కోట కోర్టు బాయ్‌కాట్

[illegible]

మైపాడు పట్టపుపాలెం మత్స్యకారుల లబోదిబో

[illegible]

చెన్నూరు వైద్యశిబిరం

[illegible]

కరువునిధుల స్వాహాలో 22 మంది సోమశిల ఇంజనీర్ల సస్పెన్షన్

[illegible] ... సింహాచలం, రామదాసు, వెంకటస్వామి, ... 19 మంది జూనియర్ ఇంజనీర్లు. ... 30 తేదీ అందజేశారు.

[illegible]

అసలు కథానాయకుడు మాత్రం రిటైరై తప్పించుకున్నాడు!

[illegible] ... 1988 మే 30 తేదీ ... -కారవ 10వ పేజీలో

అభ్యర్థుల ఎంపికలోనే అభాసుపాలైనారు!

జిల్లాలో ఎన్నికల వాతావరణం [illegible] వేడెక్కలేదు; [illegible] అభ్యర్థుల [illegible] నెల్లూరు [illegible] జె. కె. రెడ్డి [illegible] ఎవరెవరి దర్శాలు జరుగుతుంది [illegible]


[illegible] తెలియని [illegible] వదిలోయారు; అయోమయంలో [illegible]

నెల్లూరు, అల్లూరు, [illegible] సంబంధించి చివరి నిమిషం వరకు ఏమి జరుగుతుందో ఎవ్వరికీ అంతు [illegible]! నెల్లూరు లోకల్‌లో జె కె రెడ్డిగారి నామినేషన్ కాంగ్రెస్ కార్యకర్తలలోనే కాక, సాధారణ జనంలో కూడా సెన్షేషన్ సృష్టిం-

పుంటింది. తనకు అవమానం జరిగిందని, దానికి ప్రతీకారం తీర్చుకోవాలని అందరూ పట్టుబట్టినట్లున్నారు.

28 తేది నుంచి 2 తేది వరకు జె కె రెడ్డి [illegible] ఒక తీర్థయాత్రా స్థలంగా వుండింది. వచ్చేవాళ్ళు, పోయేవాళ్ళు; పూదమనేవాళ్ళు; [illegible] బెల్వగొట్టేవాళ్ళు, [illegible] రామం [illegible] వచ్చిపోతారు. అ రద్దీలో స్వంత ఆలోచనకు జె కె రెడ్డికి వ్యవధి దొరకలేదనడం అవాస్తవం కాదు.

అయినా సంప్రదింపులు, రాయబారాలు జరుగుతూనే వుంటినాయి కాబట్టి, చివరి



నిముషం వరకు కె వి సుబ్బారెడ్డి డోలాయమానంలో వుండినాడు. [illegible] సర్వేపల్లిలోనూ సి వి శేషారెడ్డికి అదే పరిస్థితి.

30 తేది అర్ధరాత్రి శ్రీ ఎక్ జనార్ధన రెడ్డి జె కె ను ఉపశమింప చేయడానికి ప్రయత్నించారు—ఫలించలేదు; అనంసంజీవరెడ్డిగారి [illegible]; 1 తేది సాయంత్రం [illegible] ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పెద్దల సమావేశం ఏర్పాటుచేశారు. వేమారెడ్డి రామచంద్రారెడ్డి, సంజీవరెడ్డి, మేనకూరు [illegible] రెడ్డివంటివారంతా మాట్లాడారు. ఇద్దరి [illegible] మధ్య రాజీకుదుర్తుందేమో చూస్తామన్నారు. అ

రాత్రికే కాపుకిరితోనమావేశమైనారు. ఏమీ తెగలేదు; జె కె కి [illegible] అధిష్టాన వర్గానికి [illegible] సమాధానంలేదు. నాకు అధిష్టానవర్గం [illegible] నేను [illegible] చేసుకునే ప్రశ్నే లేదని. పైగా తనపై పత్రికల్లో అపోహలు ఏర్పడినాయని కె వి సుబ్బారెడ్డి వాదన; గెల్చే అవకాశాలు జె కె కే ఎక్కువగా









[illegible] కావలి [illegible] పట్టడాలేదు. [illegible] పరిస్థితి. జనంలో [illegible] ఎన్నికలొచ్చేపడేసరికి అభ్యర్థులకూ మంది మార్బలం, వాహన, వస్తుసామగ్రి సమకూర్చుకోవడం కష్టంగానేవుంది. నిన్నటి వరకు టిక్కెట్ వేట, లేదా వచ్చినటిక్కెట్ నిలుపుకోవడానికే వారి పుణ్యకాలమంతా సరిపోయింది. మరి కాంగ్రెస్‌లో అధికారం అభ్యర్థుల [illegible] వరకు

-చింది; ఉద్వేగపూరితమైన [illegible], వాకోపవాదాలు జరిగాయి [illegible] గంటలోనుంచి నిష్క్రమించేది లేదనే స్థిర నిర్ణయానికి జె కె రెడ్డి [illegible] వచ్చాడు; జలోపనలో మార్పు రానివ్వకుండా చేయడానికి ఎప్పటికప్పుడు ఆవేశాలను [illegible] ఎగదోస్తూనే వుండినారు కార్యకర్తలు. స్వయంగా అయనకుండే, [illegible] కుటుంబ సభ్యులలోనే పోటీ సంకల్పం మరింత ప్రగాఢంగా

వున్నాయి కాబట్టి, అవకాశం ఇచ్చి చూడమని పెద్దం సలహా. ఇద్దరిదీ మొండి పట్టుదలలే; వినేదెవరు? విన్పించుకునేదెవరు?

ఈ మొత్తం వివాదంలో అపోహలు, అపార్థాలు, ఆవేశ, కావేషాలు, మిత్రులపై అనుమానాలు, శత్రువులపై అభిమానాలు మామూలుగానే ఏర్పడిపోయాయి అయితే, ఎవరెన్ని చెప్పినా, ఎన్ని పరిణామాలు జరిగిపోయినా, పరిస్థితులెన్ని మలుపులు తిరిగినా జె కె రెడ్డి కాంగ్రెస్ వాదిగానే

వుంటానంటున్నాడు. ఈ [illegible] కాలు, ద్వేషాలు శాశ్వతంకావు; అయన గెలిస్తే కాంగ్రెస్ పార్టీ పెద్ద పూలమాలవేసి లోపలకు పిలుస్తుంది! ఇంకొక రకంగా జరిగినా కాంగ్రెస్ పార్టీలోని స్నేహితులమాత్రం [illegible] రాదు. జె కె [illegible] సర్వాన్ని [illegible] పెట్టుకోవడం అవసరం.

ఇది అవకాశంగా తీసుకుని జె కె రెడ్డికి, జనార్ధనరెడ్డికి మధ్య కలతలు సృష్టించడానికి కుట్రలు జరుగుతున్నాయి. ఇందులో జనార్ధనరెడ్డి తప్పుందని అనుకోలేము కూడా, నెల్లూరు సీట్లలో ఒకదానికి జె కె కి టిక్కెట్ ఇప్పించడం కోసం జనార్ధనరెడ్డి గట్టి ప్రయత్నం చేసింది వాస్తవం. అయితే సిటింగ్‌రూలు క్రింద, అది అలికాలేదు; సర్వే

-తరువ 10వ పేజీలో

నెల్లూరు నియోజకవర్గాలు

విశ్లేషకుడు

జనార్దనరెడ్డి

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి [illegible] (8 తేది) మద్రాసునుంచి వెంకటగిరికి వస్తారు. [illegible] 10 రోజులపాటు [illegible] వెంకటగిరి, [illegible] నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తారు.

ఊహాగానాలు

అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థుల [illegible] యోగాలపై ఊహాగానాలు [illegible] బెట్టింగు [illegible]. రంగంలో మిగిలిన అభ్యర్థులెవరైంది నిన్న సాయంత్రం (2 తేది) వరకు తెలియలేదు. కాంగ్రెస్, తెలుగు దేశాలకు సంబంధించి ప్రచారంకూడా [illegible]. రెండు పార్టీలలోనూ నాయకులు [illegible] [illegible] ఈ పరిస్థితులలో గెలుపు [illegible] చెప్పడం దుస్సాహసమౌతుంది; [illegible]. అందువల్ల ఊహాగానాలు [illegible] చేయలేకపోతున్నారు.

నెల్లూరు, కోవూరు, వెంకటగిరి నియోజకవర్గాలపైనమాత్రం [illegible] అందరాలు, కొన్నిచోట్ల పందాలుకూడా జోరుగా సాగుతున్నాయి. ఈ మూడూ సృష్టిస్తున్నంత ఆసక్తిని, మరే నియోజకవర్గమూ కల్గించలేదు.

చెరకుతోట దగ్ధం

[illegible] 3 తేది 10 ఎకరాల చెరకుతోట [illegible] వలగావి సుబ్బరామిరెడ్డి, [illegible] రామకృష్ణారెడ్డి అనే [illegible] [illegible] 30 వేలకుపైగా నష్టము [illegible].

ఆడిటర్ ఇంట్లో దోపిడి

వేదాయపాళెంలో 8 తేది [illegible] ఆడిటర్ శ్రీ సుందరరాజారావు యింట్లో పెద్దదోపిడి జరిగింది. వేదాయపాళెం [illegible] కొత్తగా విస్తరిస్తున్న ప్రాంతంలో [illegible]. అర్ధరాత్రి 1 గంటప్రాంతంలో [illegible] [illegible] అందరూ [illegible] కత్తులు, కటార్లు చూపించి [illegible]

అభ్యర్థుల జాబితా

[illegible] పోటీచేస్తున్న అభ్యర్థుల వివరాలు.

పార్లమెంటు

పుచ్చలపల్లి పెంచలయ్య	[illegible]
డా. యం. జాగరూకులమ్మ	[illegible]
ఆర్. [illegible], ఎ.కె [illegible], [illegible] వెంకయ్య, పి కోటేశ్వరరావు, ఆర్ ఎస్ రావు, బి [illegible], [illegible]	(స్వతంత్రులు)

నెల్లూరు

జి. రమేష్‌రెడ్డి	(తె దే)
కె. వి. సుబ్బారెడ్డి	(కాం.)
కె. కె. రెడ్డి	(స్వ.)
సీక్వ వెంకయ్య, యం.డి. [illegible]	(స్వతంత్రులు)

సర్వేపల్లి

సి. వి. శేషారెడ్డి	(కాం)
పూండ్ల దశరథరామిరెడ్డి	(తె. దే)
టి. మస్తానయ్య, జి. వెంకటయ్య, కె నాగభూషణం, కె సుబ్బరామయ్య, జి.మోహన్ టి. ఆనందం	(స్వతంత్రులు)

కోవూరు

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి	(కాం)
జెలవార పోపిరెడ్డి	(తె దే)
గాది కన్నయ్య, వాపర్ల విజయమ్మ, పి. వెంకటేశ్వర్లు, యస్. రవిచంద్ర మనోహరరావు	(స్వతంత్రులు)

అల్లూరు

కె. విష్ణువర్ధనరెడ్డి	(కాం.)
జక్కా వెంకయ్య	(సి పి యం)
ఉదయగిరి బ్రహ్మయ్య	(స్వ)

కావలి

పి వెంగళరావు	(తె. దే)
? టికె యానాదిరెడ్డి	(కాం)
ఎన్ [illegible] వెంకట్రావు, ఎండి షహనాజ్‌బేగం కాటంరెడ్డి సుబ్బరామిరెడ్డి	(స్వతంత్రులు)

ఆత్మకూరు

డాక్టర్ బి. సుందరరామిరెడ్డి	(కాం)
కె. ఆంజనేయరెడ్డి	బిజెపి
బి వెంకటేశ్వరరెడ్డి, కె మాలకొండయ్య, ఆర్ రామ్‌మోహన్, ఆర్ మాలకొండయ్య, ఎల్. ప్రసాదరావు	(స్వతంత్రులు)

ఉదయగిరి

మాదాల జానకిరామ్	(కాం)
కె. విజయరామిరెడ్డి	(తె.దే)
గడ్డం పెంచలయ్య	(స్వ)

రాపూరు

మవ్వలం వెంకటరత్నంనాయుడు	(కాం)
ఆనం రామనారాయణరెడ్డి	(తె దే)

గూడూరు

పత్రా ప్రకాశరావు	(కాం)
బల్లి దుర్గాప్రసాదరావు	(తెదే)
వి. రమణయ్య, దాసరి సుందరం	(స్వ)

సూళ్ళూరుపేట

పసల పెంచలయ్య	(కాం)
సత్తి ప్రకాశం	(తె, దే)
జె ప్రసాద్	(స్వ)

వెంకటగిరి

ఎన్. చంద్రశేఖరరెడ్డి	(తె. దే)
ఎన్. జనార్దనరెడ్డి	(కాం)
కె. రామయ్య, పి వెంకటరత్నం, బొమ్మినేని వెంకటసుబ్బయ్య. ఎస్, రాజశేఖర్	(స్వతంత్రులు)

[illegible] సుందరరాజారావు గారి భార్య మెడలోని మంగళసూత్రం, [illegible] బంగారు, [illegible] బీరువాలోని [illegible] [illegible] తీసుకున్నారట. —[illegible]

దేహశుద్ధి

(మొదటి పేజీ తరువాత)

శ్రీనివాసులు అనే యువకుడిని టిక్కెట్ [illegible] తాను నామినేషన్ వేయడు. శ్రీ [illegible] గౌరు చర్చన్న [illegible] మోసగించాడు. నెల్లూరులో గోవర్ధన రెడ్డిని [illegible].

పార్లమెంట్ సభ్యుల విషయంలో మాత్రం ఆయనలాటివి సాగలేదు. వారికి రేణుక [illegible] విక్రయించు, డబ్బు దండుకొని, అభిప్రాయసర్వేకి ఒక జాబితా సమర్పించారట. అయితే హైకమాండ్ [illegible] ఆ జాబితాను [illegible], తను [illegible] చెప్పే అభ్యర్థులకు, టిక్కెట్లు పొందిన కుర్రవాళ్ళకు [illegible] అన్నారట. సంబంధం ఇచ్చి వుంటే, పార్లమెంట్ టిక్కెట్లను పాతు చేసి వుండేవారు వెన్నారెడ్డి.

మొత్తంమీద కాంగ్రెస్ వున్న క్లిష్టపరిస్థితులలో వెన్నారెడ్డి వంటివారి కారణంగా, ఆ పార్టీ దురదృష్టమనే భావించాలి. ఉన్న సమస్యలు చాలవన్నట్లు కర్నూలు నుంచి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఒక ప్రకటన చేస్తూ, కాబోయే ముఖ్యమంత్రి వెన్నారెడ్డేనని అన్నారు. ఇది పార్టీలో తీవ్రమైన అలజడి రేపింది. రాష్ట్ర నాయకులంతా మండిపడుతున్నారు. [illegible] ఆలోచనలో వున్నారు.

కాంగ్రెస్‌లో ఎన్ని తప్పులు జరుగుతున్నప్పటికీ, ప్రజలలో ఆ పార్టీపట్ల ఇదివరకటంత వ్యతిరేకత కన్పించకపోవటమే రాజకీయ పరిశీలకులను ఆశ్చర్య పరుస్తున్నది. ఒక అంచనా ప్రకారం ఈసారి కనీసం 16 పార్లమెంట్ సీట్లలోనైనా కాంగ్రెస్ గెలువవచ్చునంటున్నారు. అసెంబ్లీపైనమాత్రం ఎవరికీ ఆశలులేవు. ★

జనవాణి

(6వ పేజీ తరువాత)

వద్దుమొర్రో అని అయోధ్య ప్రజలు మఠాధిపతులు, అర్చకులుమొత్తుకుంటున్నా శిలాపూజలరతంగం దేశమంతటా జరుగుతున్నది [illegible] రాజకీయ [illegible] గిరి [illegible] అనగలరా!

ఏమి కోరవలెనుకొంటున్నారని ఈ [illegible] రాముడిపై ప్రేమేనా మరి అంతగా ఆపలేకపోలేదనే కక్షి [illegible] పెట్టి [illegible] ఏకాది కాలంలో రాష్ట్ర రాజకీయమూ, ఎన్ని ముఠాలులేక 'రామో విగ్రహవాన్ ధర్మః' అన్నారు వాల్మీకి మహర్షి. ఆ ధర్మ స్వరూపుని పేరిటనా ఇంత రక్తపాతం [illegible] పెట్టుకోవడం, కత్తులు దూసుకోవడం, గొంతులు కోసుకోవడం, ధర్మమా? మనిషివల్ల మనిషి చూపిస్తున్న దారుణమైన అమానుషత్వానికి, దయారాహిత్యానికి ఆ రాముడే కారకుడా? పిచ్చి సాకుగా కట్టకలిస్తే రాముడు, రాముడికి ప్రియమైన ప్రజలు సంతోషించే రీతిగా కట్టవచ్చుకదా దేవాలయాన్ని?

నెల్లూరు —శారదాకుమార్

నెల్లూరు ముచ్చట్లు

(8వ పేజీ తరువాత)

ఈలోగా చుట్టుపక్కలవారు గుమికూడి అరవబోయారట; కానీ, బయట వున్న బందిపోట్లు వారిపై రాళ్ళు విసిరి, అరిస్తే లోపలున్నవారందరినీ చంపేస్తామని బెదరించారట. పోలీసుకు ఫోన్ చేశారటగాని, వారు వచ్చేలోగా వీరు వెళ్ళిపోయారు. మొత్తం దోపిడి 25 నిముషాలలో పూర్తిచేసుకున్నారట బందిపోట్లందరూ అరవయాసలో తెలుగులో మాట్లాడారట

వేదాయపాళెం ప్రాంతంలో శరవేగంగా ఇళ్ళ నిర్మాణం జరుగుతున్నది. ఇళ్ళు చెదురుమదురుగా వుండడంతో బందిపోట్లకు అనువుగావుంది వాతావరణం. పోలీసులు ఈ ప్రాంతంలో రాత్రిపూట ప్రత్యేక

వివరాలు [illegible] లేదు.

జె. కె. రెడ్డిపై ప్రేమతో ఆత్మహత్యాయత్నం

జె. కె. రెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకుండా అవమానపరచినందుకు నిరసనగా 2 తేది మధ్యాహ్నం ఇద్దరు యువకులు ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. జిల్లా యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ మొహిద్దీన్, కృష్ణ [illegible] జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ రఫీ అనే యువకులిద్దరు కోర్టులోనే నిద్రమాత్రలు మ్రింగి పడిపోయారట; వారిని వెంటనే పెద్దాసుపత్రికి తరలించి, ప్రతిక్షించారు.

రాజకీయనాయకులపై ఇంత వెర్రి అభిమానం [illegible] అదుర్దపడవిషయం. [illegible] ఇంకెక్కడా జరగవు. జె. కె. రెడ్డికి [illegible] సంపద, [illegible]! ★

దేశం చిత్రం

(7వ పేజీ తరువాత)

[illegible] దొరకవు [illegible]! పైగా అర్థ అంగబలాంలో, ఇ [illegible] వరదయాంలో శ్రీనివాసులురెడ్డికంటే మాధిరెడ్డి ఒకమెట్టు పైన వుంటారు.

మొత్తంమీద తెలుగుదేశం అభ్యర్థుల ఎంపిక పార్టీని ఐదతుల్లో పెద్దగా సమస్యలు సృష్టించలేదు. ఒకరకంగా ఇదే ఆ పార్టీ అదృష్టమనుకోవాలి! ★



ఉత్తరక్రియలు

మా తల్లి
కందికట్టు బాలసరస్వతమ్మ
27-10-89 తేది శుక్రవారం
స్వర్గస్థురాలైనది.
ఆమె ఉత్తరక్రియలు 8-11-89 బుధవారం నెల్లూరు కరణాలవీధిలో మా స్వగృహమునజరుగును. కాన తెలియజేయడమైనది.

—కందికట్టు చంద్రశేఖరం, నాగరాజు, వెంకటరమణ

అసంతృప్తి, అలుకలు దిగమ్రింగుకుంటున్నారు!

కాంగ్రెస్‌తో పోలిస్తే తెలుగుదేశం పరిస్థితి మెరుగనేగాని, వారి అసంతృప్తి కూడా, అలుకల రీకాకు తక్కువేం లేదు. అనంతవాడు ఆగ్రోశంతో ఉడికిపోతున్నారు. రామనారాయణరెడ్డికి రాపూరు సీటు పెద్ద దిక్క దాన్ని మార్పించుకోవడానికి చేసిన ప్రయత్నాలు వ్యర్థమైనాయి పైగా అడిగిన దానికి సూదిపోటు మాటలతో ...తిపాటిరాజు శ్రీనివాసులురెడ్డిని తీసేసిన తర్వాత మంత్రిపదవిన్నా, జిల్లాలో సీటు పెద్దరికం రెడ్డి దక్కుతున్నట్లున్నారు సోదరుడిలాగా, ఆగ్రహం అభిప్రాయభేదం పైకిందే తనపైనే అధిరంకారవడంవల్ల, మంత్రిగారికి తావి రావడంలేదు. అసలే గెలుపు అనుమానాస్పదమైన రాపూరులో కుటుంబ రీకాకులు, వర్గాలలోని విభేదాలు, సల్లిపత్రిక వస్తి విషమింపజేస్తున్నాయి

ఆనం కుటుంబంలో జిల్లాకు సంబంధించినంతవరకు యాక్టివ్ మెంబర్ వివేకానందరెడ్డి! రామనారాయణరెడ్డి పదవులలో పైకెగబ్రాకినా, అనుచరులలో అభిమానం సంపాదించుకోలేకపోయాడు. ఆనం భక్తవత్సలు రెడ్డిగారు టిక్కెట్ ఇస్తే పోటీకి రెడీయేకాని, ఇంకొకరికోసం ఒక్కలిపించుకునే తొందరలేనివాడు. ఈ పరిస్థితిలో వివేకానందరెడ్డి అలుకప్రభావం రాపూరు, నెల్లూరులపై పడే ప్రమాదముందని దేశం నాయకులు భయపడుతున్నారు. హైదరాబాదులోనే కోపగృహంలో సెటిలైపోయిన అన్నను బుజ్జగించడానికి రామనారాయణరెడ్డి నామినేషన్ వేయగానే హైదరాబాద్ వెళ్ళారు; అక్కడ ఏమిజరిగిందో తెలియదు కాని ఒక్కడే తిరిగివచ్చారు.

నిజానికి కాంగ్రెస్ కంటే జిల్లా తెలుగుదేశంలో టిక్కెట్లకోసం తంగవరినవారి సంఖ్య అధికం. సాక్షాత్తు జిల్లా అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డికి కూడా టోపీపెయ్య చూపించింది అధిష్ఠానవర్గం. జిల్లాలో ఎన్ టి ఆర్ 'ఆత్మీయవర్గం' గా పేరుపొందిన ధనేకులం, గంగినేని రమణయ్య నాయుడు, దేవూరి బాబూరావుల త్రయానికిసైతం సున్నాచుట్టాడు. ఉదయగిరి సుంకర హనుమంతరావుకు టిక్కెట్ చేతిలోపెట్టి, తిరిగి పెరుక్కున్నాడు. బెజవాడ పాపిరెడ్డి కుటుంబీకులకు అల్లూరులో ఆశాభంగం ఎదురైంది. కాకిలొండపనాయుడు ఆంధ్రాగిరికి చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు; ఒక్క సర్వేపల్లిలోనే 18 మందిని నిరాకరించారు.

తెలుగుదేశం అధ్యాయం

ఇంతమంది భంగపడినా, తిరుగుబాట్లు, వెన్నుపోట్ల సమస్య కాంగ్రెస్‌కున్నంతగా, తెలుగుదేశంలోలేదు. ఎవరికివారు అసంతృప్తి, అలుకలు దిగమ్రింగుకున్నారనే అనుకోవాలి. చేపవృమీద అలిగితే నష్టం ఎవరికనే సత్యం తెలిసినవారుకదా!

మొత్తంమీద ఎన్ టి రామారావు జిల్లాలో ఒకటి రెండు నియోజకవర్గాలలో తప్ప, గెలుపును ప్రధానంగా తీసుకుని టిక్కెట్ల పంపకం చేసినట్లున్నారు. కాంగ్రెస్ నాయకులు చేయలేకపోయిన పని ఇది. మొగమాటాలు, మోహమాటాలు, నగరం నుంచి కొత్తవారనే ఆదర్శాలు అన్నీ తల పెట్టి, పార్టీ విజయాన్నే పరమావధిగా భావించడమేకాదు. అవసరమైన చోట అభిమానాన్నికూడా చంపుకున్నాడు. వెంకటగిరిలో నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి టిక్కెట్టు ఇవ్వకముందే, ఎన్టీఆర్ తనకు తానే ఎంతో రాజీపడివుండాలి.

ఆయనసరే. జనార్ధనరెడ్డిని ఎదిరించే మొనగాడు మరెవ్వరూ దొరకక దిగ్గరతీశాననుకుందాం; సత్తి ప్రకాశం సంగతేమిటి? నాదెండ్ల భాస్కరరావు శిబిరంలో రక్షణ పొందినవారతడు. అయినా టిక్కెట్ ఇచ్చాడంటే. వేనాటి సోదరుల అండలేనిదే సూళ్లూరుపేటలో పార్టీకి మనుగడలేదని భావించివుండాలి. ఎన్టీ ఆర్ వంటి అహంభావి ఇంతగా రాజీపడ్డారంటేనే, తనపార్టీ గెలుపుపట్ల ఆయన ఎంత పట్టుదలతో వున్నాడో అర్థంచేసుకోవచ్చు.

ఉదయగిరిలోనూ అదే జరిగింది. మొదటగా టిక్కెట్ శ్రీ సుంకర హనుమంతరావుకే ఇచ్చారు. ... కంభం విజయరామిరెడ్డి నేడుగా ఎన్టీఆర్‌నే బెదిరించి వచ్చారట. ఉదయగిరిలో నెల్లూరు నా ... రాయలసీమ తరహాలో రౌద్రరూపం ధరించాలి; నన్ను కాదంటే పార్టీకి పుట్టగతులు లేకుండాచేస్తాను'' అని దబాయించి వచ్చాడట.

హనుమంతరావుకు సిఫార్సు చేసింది ఎన్టీఆర్ సుపుత్రుడు; అయినా కొడుకు మాట కాదని విజయరామిరెడ్డిని వెతక్కపిల్చి, టిక్కెట్ ఇచ్చి పంపాడు.

కోవూరులో శ్రీ బెజవాడ పాపిరెడ్డిని పోటీకి దింపడంలోనే ఎన్టీఆర్ వ్యూహచతురత అర్థమైపోతుంది. శ్రీనివాసులురెడ్డి వ్యాఖ్యలకి, నిందారోపణా వాక్యాలకి పాపిరెడ్డి అభ్యర్థి అయితే బ్రేక్ పడిపోతుంది. తప్పులెన్నడానికి పాపిరెడ్డి రాజకీయ జీవితంలో ...

"... కట్టబెట్టాం; నీ సంతృప్తికోసం లక్ష్మయ్యనాయుణ్ణి, అంకయ్యగౌడ్‌ను విస్మరించుకున్నాం; పార్టీని జిల్లాలో పటిష్ఠం చేయాల్సింది పోయి, నీ నియోజకవర్గంలో నీకు సీటువద్దని ఆగంచేస్తున్నావు-ఇది నీకే వరుసకుక్కనగాలేదా; పోటీకే భయపడి పోయేనీకు మంత్రిత్వం దండగకాదా'' అన్నారట, అధినేతలు.

వివేకానందరెడ్డికి టిక్కెట్ రాకపోవడంతో, వారి వర్గమంతా దిగాలుపడిపోయింది. ఆ నిందనూ రామనారాయణ...

—కొంపెల్ల రవి పిటిలో

పబ్లిక్ నోటీసు

నా కక్షిదారుడు నెల్లూరు స్టోన్‌హౌసు పేట కాపురస్తుడు వాసా వీరస్వామి కుమా వాసా వెంకటరమణయ్య సంజాయిషీ మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా.

నా కక్షిదారుని కుమార్తె పద్మ అను ఆమె నా కక్షిదారుని సంతకములను అదే విధముగా ఫోర్జరీ సంతకములను చేసి మరియు సదరు పద్మ తన సంతకములను చేసి దాఖలు చేస్తున్నట్లు అనుమానము వచ్చినందువల్ల అట్లు నా కక్షిదారుని సంతకములు ఫోర్జరీ చేసి సదరు పద్మ ఏదైనా దాఖలు, అరుమానములు వగైరాలు చేసి వున్నప్పటికిని మరియు ఇకమీదట అవిధముగా చేసినను సదరు దాఖలు, అరుమానములు వగైరాలు నా కక్షిదారునిగాని, అతని ఆస్తిపాస్తులనుగాని బద్ధగించవని తెలుపడమైనది. ఒకవేళ సదరు పద్మతో కలిసినా, కక్షిదారుని సంతకములను, ఫోర్జరీలు చేసివున్నట్లయితే సదరు పద్మ మరియు అందుకు సంబంధించిన ఇతరుల మీద సివిల్, క్రిమినల్ వగైరా చర్యలు తీసుకొనబడునని అందుకు వారు బాధ్యుల గుదురనికూడా తెలియజేయడమైనది. నా కక్షిదారుడు మరియు సదరు పద్మ వేరు వేరుగా వుంటున్నారనియున్ను ఆమెకు నా కక్షిదారునికి ఏలాంటి సంబంధములేదనియున్ను కూడా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పి. కోదండరామయ్య,
అడ్వకేటు, నెల్లూరు.

నెల్లూరు 4-వ అడిషనల్ డి. ము. కోర్టులో

O. S. No, 1533 of 1988

ఇండియన్ బ్యాంకి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజరు, నెల్లూరు -వాది

ఎదిరి

2. V. Sudhakar S/o Subba ramaiah, Chandramouli Nagar, Vedayapalem, Nellore-4 -ప్రతివాది

వాదికి రావలసిన బాకీ రూ 7704.25 పైకము రాబట్టుటకు దావానోటీసు తే 20-11-89 ది గావున వస్తే ది వాది పై కోర్టులో ఉదయం 10-30 గంటలకు స్వయముగాని లేక ప్లీడరుద్వారాగాని హాజరయి జవాబులను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు విషయము ప్రతివాది పరోక్షములో నిర్ణయించబడును. అని తెలియజేయడమైనది.

—ఎస్. వెంకటసుబ్బారెడ్డి, వాది వకీలు

శివారెడ్డి పద్యాలు

ఎన్టీయారు

నెల్లూరులో [illegible] తెలుగు కొన్నాళ్ళు
పాటు నీవు తెలుగువాండవన్ను :
రాయించినవరకు నష్టమే [illegible]
అవసరమ్ము లేదు, అవినయము!

ఆశైన కొంత మద్దతిచ్చువారి
పకుగుదిర్తురాదు ప్రతిదానికి
పదితె రాజువారి పర్యాటిపోతాయి,
మంచి సెపితె వినవు మతిస్థిరంబు!

బిషిబెట్టికుడ్డ బి. జె. పి. సితోడ
తెయిగించవచ్చు సి పి యమ్మ
ఓట్లురావు, నీవు పోడేటిఖాయమ్ము
ఎంతెగెట్టిపేరు ఎన్టీయారు!

రాలరుస్త్రీలావు కాంగ్రెసుపార్టిపై
ఎత్తిరావు ధ్వజము ఎంత అహము;
నీవుమినిష్టర్లులావు తెగగొట్టుకుంటావు
కేరులారా, ఎంత రెస్టలెసు!

కాంగ్రెస్

కళ్ళుతెరుచుకోండి కాంగ్రెసుకోటిర్ప
గెలిపియుంది దీన కలదు యిహము
పరము, కాంగిరేసు పడిపోతె ఖైయాంధ్ర
కూలిపోద్ది వరకకూపమౌద్ది!

ఆదినుండి నాకు అమితగారాబమ్ము
కళ్ళుకష్టుకుంట కాంగ్రెసంటె,
ఎన్నికలనుగూర్చి ఏదేదో వ్రాశాను
వాపోవ్వారవ్వా కవిని యెప్పుడింతె!

సింహపురి

(4 పేజీ కొరవ)

స్వయంగా గమనిస్తే దాన్ని సంస్కరించడం పెద్ద సమస్యకాదు. ఆ వార్డు కొన్ని ఐదారేండ్లుగాని, అరడికి ఆ సమస్య పట్టించుకోవడం లేదు. 8 కోట్ల ఆదాయంవున్న మునిసిపాలిటీలో స్మశానానికి లైట్లు వేయించడం, కాలువలు పెట్టించడం, రేకుల షెడ్లు నిర్మించడం పెద్ద పనా?

దీనివల్ల నెల్లూరుకి బడ్జెట్ అప్పిట్రైటరంగా వుండిపోతున్నాయని, తక్షణమే ఈ రెండు కాలేజీల భర్తీ చేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

ఎన్నికలలో తాత్కాలిక పోలీసు ఉద్యోగాలు

ఆటవి, పోలీసుశాఖలు, సైన్యంలో పనిచేసి రిటైరైనవారికి ఎన్నికల సందర్భంగా తాత్కాలికోద్యోగాలు కల్పిస్తామని ఎస్‌పి ప్రకటించారు. 20 నుండి 22 తేది వరకు పనిచేయాలి; రోజుకు 35 రూపాయల జీతం ఇస్తారట. ఆసక్తి వున్నవారు తమకు దగ్గరలోని పోలీసు స్టేషన్లలో వెంటనే దరఖాస్తులు పెట్టుకోవచ్చు.

ఎ పి టి ఎఫ్ కార్యవర్గం

ఆం. ప్ర. టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖకు కొత్త కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడుగా శ్రీ కె. గాలయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్ సుబ్రహ్మణ్యం, ఎస్ ఎం డి ముస్తఫా, వి. ప్రభాకరరెడ్డి; ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి కోటయ్య, కార్యదర్శులుగా శ్రీ డి కోటయ్య, వై. నాగభూషణం, టి. సుబ్బారావు, సుధాకరరెడ్డి ఎన్నికైనారు.

డాక్టర్ల సంఘానికి స్థలవిరాళం

డాక్టర్ల సంఘం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు శాఖకు భవనం నిర్మించుకోవడానికి డాక్టర్ ఎం. ఎస్. కౌసల్య, శ్రీమతి సంయుక్త స్థలం విరాళంగా ఇచ్చారట. ఐ ఎం ఎ వార్షిక వివేదికలో వారిద్దరికీ కృతజ్ఞతలు చెప్పారు! ఇప్పుడు ఐ ఎ ఎం సమావేశాలకు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి భవనాన్ని వాడుకొంటున్నారు.

నెల్లూర్ ఐ ఎం ఎ లో 268 మంది సభ్యులున్నారట. ఒంటరిచిన్న టౌన్లలో అందరు డాక్టర్లుండడం విశేషమేకదా! ఈ సంఘానికి డాక్టర్ జె. వి. శేషారెడ్డి అధ్యక్షుడు; డాక్టర్ పూర్ల దశరధరామిరెడ్డి కార్యదర్శి.

లేబరాఫీసర్లు లేరు

నెల్లూరుజిల్లా లేబరాఫీసర్ పోస్టు ఒక దీర్ఘ సంవత్సరంనుంచి, అసిస్టెంట్ లేబరాఫీసర్ పోస్టు ఆరునెలలనుంచి ఖాళీగా వున్నాయి. ప్రభుత్వం ఆక్కడెవ్వర్నీ నియమించకపోవడంవల్ల ఐ ఎన్ టి యు సి జిల్లాకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ మస్తాన్ అహమ్మద్‌ఖాన్ నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనికార్మికుల సమస్యలపండిపి

పిల్లల సంస్థ పిల్లల కోసమే

నెల్లూరు, జేమ్స్‌గార్డెన్‌లోని సి హెచ్ చిల్డ్రన్స్ అసోసియేషన్ పూర్తిగా పిల్లల కోసమే నిర్వహిస్తున్నామని శ్రీ వి రవీంద్ర వ్రాస్తున్నారు. పదవతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులివ్వడం; ఆటల్లో శిక్షణనివ్వడం, పోటీలు పెట్టడం; పేద విద్యార్థులకు పుస్తకాలు కొనిపెట్టడం, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారట. ఈ సంఘం కార్యవర్గంలోని వారందరూ 16, 17 ఏళ్ళ ప్రాయంవారే!

మంచిపనులు తలపెడుతున్న ఈసంఘానికి, పెద్దలుకూడా ప్రోత్సాహం ఇవ్వడం అవసరం. వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతరచోట్లకూడా హైస్కూలుస్థాయి పిల్లలకు సంఘాలేర్పరచి నిర్మాణాత్మక కార్యక్రమాలపట్ల వారిలో ఆసక్తిని రేకెత్తిస్తే బాగుంటుందేమో!

లయన్స్ పోటీలు

నెల్లూరు లయన్స్ క్లబ్, ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా హైస్కూలు విద్యార్థులకు వక్తృత్వపోటీలు నిర్వహించింది. శ్రీ పాండురంగం పోటీలు జరిపించారు; క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనార్ బహుమతులు పంచారు; కార్యదర్శి శ్రీ సత్యనారాయణ స్వాగత వందనాలు చెప్పారు.

సిమెంట్‌రోడ్ల స్వాహా- కౌన్సిలర్ ఆరోపణ

నెల్లూరు మునిసిపాలిటీలోని 16వార్డులో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు కలిసి కాంట్రాక్టు పనుల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని, కౌన్సిలర్ శ్రీమతి సి. ధరణి ఆరోపిస్తున్నారు. 4 అంగుళాల మందంతో వేయాల్సిన సిమెంటురోడ్లను 3 అంగుళాలతో సరిపెడుతున్నారట. సైడుకాలువలకు బెడ్ కాంక్రీటుకూడా వేయకుండా దూకమాటివ్ చేస్తున్నారట. అధికార్లకు చెప్పినా ఈ దోపిడీ ఆగడంలేదట, ఇంజనీరుగారు అసలు ఏదీ పట్టించుకోవడం లేదనీ, నెల్లూరులోనే వుండడంలేదని ఆమె విర్శాదు.

ధర్మణగారూ - కౌన్సిలరే చేస్తున్న ఆరోపణ ఇది; విచారించడం మీబాధ్యత.

రామచంద్రారెడ్డి హాస్పిటల్లో ఎండోస్కోప్

నెల్లూరు, డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో ఎండోస్కోపిక్ అనే అధునిక వైద్యపరికరం అమర్చారు. అపాయం లేనిపరికరమిది. గ్యాస్ట్రిక్ వ్యాధుల పరీక్షలోనికి సమగ్రంగా అధ్యయనం చేసి, చికిత్స చేయడానికి వీలు కల్పిస్తుంది.

29 తేది అదివారం, ఈ పరికరాన్ని హైదరాబాదు, మెడినోవా స్పెషలిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ జె శేషారెడ్డి అధ్యక్షత వహించారు.

రైతులోకం

(4వ పేజీ కొరవ)

సమదూరాన్ని, పెద్ద పచ్చఅరటికి 1 . 8 మీటర్ల సమదూరం; పొట్టి పచ్చ అరటికి ఒకటిన్నరమీటరు సమదూరంలో పొడవు, వెడల్పు, లోతు 30 సెం మీ వుండేలా గుంటలు త్రవ్వాలి. అట్లా త్రవ్విన గుంటల మట్టికి 10 కిలోలు బాగా చివికిన పశువుల ఎరువు, 250 గ్రా. సూపర్ ఫాస్ఫేటు, 50 గ్రా. బి. హెచ్. సి 10 శాతం పొడి కలిపి వుంచుకోవాలి.

విత్తనపు పిలకల ఎంపిక :

ఆరోగ్యవంతమైన, 3 నెలల వయసు కలిగి, దుంప బరువు ఒకటిన్నర కిలో లున్న సూదిపిలకలను మాత్రమే ఎంచుకోవాలి.

పిలకలను తయారుచేయుట :

ఎంపిక చేసిన పిలకదుంపను త్రవ్వి, వేళ్ళు, మన్ను వేరుచేసి శుభ్రపరచాలి. దుంప పైభాగాన వున్న కాండాన్ని ఏటవాలుగా కోయాలి. అలా తయారుచేసిన పిలకలను 0.1 శాతం బేవిస్టిన్ మందు ద్రావణంలో 15 నిముషాలు ముంచి తీసి నాటుకోవాలి. పిలకలను గుంటలమధ్య నాటుతూ, అలాకలిపినమన్నుతో గుంటను నింపుకోవాలి. అదే రోజున నీటితడి పెట్టాలి. రెండురోజుల తర్వాత పిలకల చుట్టూవున్న మట్టిని గట్టిగాతొక్కి పిలక యొక్క దుంపకు గాలి తగలకుండ చూడాలి.

పడి మొక్కలు లేక ఖాళీలు :

అరటిపిలకనాటిన 10 నుండి 15 రోజులకు కొత్తవేళ్ళు తొడుగుతాయి. 15 రోజులకు కొత్తవేళ్ళురానిపిలకలను చనిపోయిన వాటిగా పరిగణించాలి. వాటిని పెరికివేసి మంచివాటిని నాటుకోవాలి.

ఎరువులు :

ఒక్కొక్క అరటి మొక్కకు 200గ్రా. నత్రజని; 200 గ్రా. పొటాష్ ఎరువులు వేయవలసి వుంటుంది. దీనిని 4 సమభాగాలుగ చేసి నాటిన 45 రోజులకు మొదటి దఫావేసి, అదేవ్యవధిలో మిగిలినభాగాలను దఫాలుగావేయాలి. అంటే మొక్క నాటిన 45, 90, 135, 175 రోజులకు, మొక్కకు రెండు వైపుల 45 నుండి 60 సెం. మీ. దూరంలో 10 సెం మీ. లోతుత్రవ్వి, ఈ ఎరువుల్నివేసి, మట్టితోకప్పి, వెంటనే నీరు పెట్టాలి.

నీరుకట్టుట :

పిలకలు నాటిన వెంటనే తుంపరతోగాని, లేక నున్నటికట్ట నీరు పెట్టాలి. అరటికి 35 నుండి 40 తడులు పెట్టవలసి వుంటుంది. భూమినిబట్టి, వ్యవసాయపద్ధతులను అనుసరించి నీటి అవసరము గమనించి తడులు పెట్టాలి. ఎరువువేసిన వెంటనే నీరుకట్టాలి. వేసవిలో 5 లేక 6 రోజులకొకసారి తడి పెట్టాల్సివుంది. ఆలస్యంగా తడికట్టుటవల్ల గెలవేయుట ఆలస్యమౌతుంది. గెలలో పండ్లుచిన్నవిగావుంటాయి. పండునాణ్యత తగ్గిపోతుంది.

భూమిని తక్కువతో కప్పివేయుట :

అరటి నాటిన భూమిని అరటి (లేక) చెరుకు ఆకు (15 టన్నులు హెక్టారుకు)తో కప్పినట్లయితే కలుపును నివారించవచ్చు. తేమను ఎక్కువ కాలం పట్టివుంచుటవలన అరటి ఏపుగా పెరిగి దిగుబడులు కూడా పెరుగుతాయి.

అంతరకృషి

అరటికి అధికముగా ఎరువులువేయుట, ఎక్కువ తడులు పెట్టడంవల్ల, కలుపుఅధికంగా పెరుగుతుంది, అరటినాటిన మొదటి మూడుమాసాలవరకు నాగలి లేక గొర్రు సహాయంతో మొక్కల మధ్య నేలనుదున్ని కలుపు నివారించవచ్చు. తర్వాత పైన ఆకుల నేలను కప్పివేయుటవలన కలుపు తగ్గిపోతుంది. ఆ తరువాత కూలీలతో కలుపు తీయించవచ్చు లేక పారాక్వాట్ మందు ద్రావణమును కలుపుపై పిచికారి చేసి కలుపును నివారించవచ్చును.

పిలకల నిర్మూలన

నాటిన 3 లేక 4 నెలలకు అరటి పిలకలు వేయుట మొదలవుతుంది. అరటిగెల వేసేవరకు నెలరోజులకొకసారి కొడవలితో లేక కత్తితో కోసేకన్న, వెడల్పాటి ఆకు కలిగిన గునపంతో కొద్దిపాటి దుంప వచ్చేలా పిలకలను త్రవ్వడం మంచిది. 7వ నెలనుండి ఒక పిలకను తోటకు వదలి పెట్టాలి. గెలవేసిన తర్వాత దుంపకు దెబ్బ లేకుండా కొడవలితో కోయాలి.

తరువాతి జాగ్రత్తలు

ఎండిన ఆకులు, తెగులుతగిలిన ఆకులు నెలకొకసారి చెట్టునుండి కోసి, దిమగట్లుగా వేసి కాల్చివేయాలి. మొక్కల చుట్టు మట్టిని ఎగదోసి మొదలుకు బలం చేకూర్చాలి. మొక్కలు (పొడవు రకాలు) గెల వేసేటప్పుడు వెదురుగడలు పాతి చెట్టు గెల బరువుకు గాలికి పడిపోకుండ జాగ్రత్త పడాలి. గెలలోని పండ్ల హస్తాలన్నీ విచ్చుకొన్న తర్వాత మిగిలిన అరటి పువ్వును కోసివేయాలి. అరటిగెల వేసిన తర్వాత రెండునుండి మూడు నెలలకు కోతకు వస్తుంది. గెలను కోసేటప్పుడు చెట్టును వీలైనంత ఎక్కువ ఎత్తులో నరకాలి. పూర్తిగ తయారైన గెలలోని పండ్లు కోణములు అన్నీపోయి గుండ్రంగా తయారౌతాయి. దూర ప్రాంతాలకు ఎగుమతి చేసే గెలలను ముప్పాతిక వయసులోనే కోద్ది 2 లేక 3 ఆకులు చుట్టి ఎగుమతి చేయాలి. ★



'ఇంద్రుడు-చంద్రుడు' లో కమల్‌హాసన్, విజయశాంతి

అయ్యా దాసరీ- ప్రేక్షకులు వెర్రివెంగళప్పలనుకున్నారా?

ఏ జన్మలో చేసినపాపం, ఆ జన్మలోనే అనుభవించాలని రూలు; తెలుగు సినిమా ప్రేక్షకుడిగా పుట్టిన పాపానికి, ప్రాయశ్చిత్తమా తెలుగు చిత్రంతోనే అన్నట్లుగాలని దాసరి నారాయణరావు భావించినట్లున్నారు: ప్రేక్షకుడి మెదడులోని ప్రతి నరమూ పిచ్చిపట్టి, పిచ్చిపట్టి, పలిపినలిపి, ఇక జన్మలో తెలుగుసినిమా జోలికి రాము మహాప్రభో అని వెర్రికేకపెట్టి, హాలు బయటకు పరుగెత్తే, ప్రాణమైన శిక్ష విధించాడు ప్రేక్షకులకు.

'లంకేశ్వరుడు'! ఎంత పొంగా మా సృష్టించారీ చిత్రం విడుదలకు ముందు: దాసరికి నూరవ సినిమా అని, గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కించే షరానా చిత్రమని, డబ్బును మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చు పెట్టారని, రికార్డులను బ్రద్దలు కొట్టేయటోతున్నారని, అదని, ఇదని ఆగం చేశారు!

ఫస్ట్ నైట్ చిత్రహింసకి లొంగిని నేస్తున్నా, ఈ సినిమా హాల్లో మాకేని ఐదారాటలు చూపిస్తే-మహాప్రభో అంతా నిజంచెప్తా, మీరు చెప్పింది ఒప్పుకుంటా అని పోలీసుల కాళ్ళు పట్టుకోంటాడేమోననిపిస్తుంది! అదసలు సినిమాయేనా? దానికి కథంటూ ఒకటుందా? దర్శకత్వం కన్పిస్తుందా? దాసరిగారు తెలుగు ప్రేక్షకులంటే ఏమనుకొంటున్నారు? వెర్రి వెంగళప్ప లనుకొంటున్నారా? లేక బుర్రన్నది లేని పింతమృగాలుగా భావిస్తున్నారా? సినిమా పేరుతో నాలుగుసీన్లు పెనురాకెక్కించి, వాటిని ఒకదానికొకటి అతికించి, తెరపైకి తోలేస్తే-చెవిలో పువ్వులు పెట్టుకుని, నోట్లో వేలేసుకుని, గుడ్లుమిటకరించి, జొల్లుకార్చుకుంటూ, ఈలలు కొట్టుకొంటూ, చప్పట్లు కట్టుకుంటూ చూస్తారను కున్నారా?

'లంకేశ్వరుడు' అనేపేరు మనంగా విన్నిస్తుందనీ, సెంటిమెంట్లు పండిస్తుందని సెలక్టుచేసుకున్నట్లున్నారు. కథకు, దానికి సంబంధంలేదు. అసలు ఆ లంకలేదు, హీరో లంకేశ్వరుడూ కాదు. అతడొక పనికి మాలిన గూండా. వ్యభిచారి, చెల్లెలు, అమ్మలాంటి పాత్రలు లేని పెడతారు. డబ్బు కోసం ఎవర్ని అయినా చంపుతారు. మనకు మనోవిజ్ఞానం చూపుతారు.

దాసరివారి సుదీర్ఘ సుత్తులాంటి త్రైలా

> లంకేశ్వరుడు-
> ఇది చిత్రసమీక్షకాదు,
> చిత్రహింసల వ్యథ

గులలో ఒప్పు. ఆ హీరో లో వెతికినా మనకు ఆదర్శం కన్పించదు. అసలు కథకు, అతడి గూండాయిజానికి అతుకే కుదరలేదు. ఐ పి ఎస్ ఉద్యోగాన్ని బజారులో పంతాయలు కొన్నంత సులభంగా కొనవచ్చని భావించే దాసరివారి మానసిక స్థితిపైన నాకు పెద్ద ధర్మసందేహం వస్తున్నది. ఐస్‌క్రీం కొని పెట్టినంత సులభంగా ఎస్ పి ఉద్యోగ మిప్పించమని మాదాంబేని తెచ్చుకున్న బిక్కధ్వాయి; నీతి, నిజాయితీల గురించి నోటిదాకు పగిలిపోయేలా మాట్లాడుతుం టే మనకు ఏడ్వాలో, నవ్వాలోకూడా అర్థంకాదు.

-కొరవ 11వ పేజీలో

దర్శకుడి పేరు డాబులతో పనిలేదని నిరూపించింది శివ!

నాగార్జునతో అన్నపూర్ణ స్టూడియోస్ వారు తీసిన "శివ" చిత్రం దర్శకుడు కొత్తవాడు. అతను ఓ విద్యార్థి. దానిని ఎలా తెరకెక్కించవచ్చో తెలియజేస్తే, నాగార్జునఅతన్నే దర్శకుడిగా సెలెక్ట్‌చేశారు. తొలి చిత్రంలోనే ఆ దర్శకుడు అద్భుతమైన పనితనాన్ని చూపాడు! చిత్రం సూపర్‌హిట్ అయింది. అందుచేత; ఒక చిత్రం హిట్ అవడానికి పేరుమోసిన దర్శకుని అవసరం లేదని నిరూపణ అయింది. శక్తిసామర్థ్యాలున్న ఏ కొత్త దర్శకుడైనా ప్రేక్షకులను ఒప్పించి ఆకట్టుకో గలడని నిరూపమైంది, అందుకే ఆచిత్రాన్ని తమిళంలో డబ్‌చేయడానికి తమిళ కొను గోలుదార్లు ఎక్కువ మొత్తాన్ని చెల్లించ దానికి సిద్ధపడ్డా నిర్మాతలు అంగీకరించక, తామే డబ్‌చేయడానికి నిశ్చయించారు. నాగార్జున నటించిన "గీతాంజలి" తమిళ డబ్బింగ్ చిత్రం 18 థియేటర్లలో వంద రోజులు పూర్తి చేసుకోబోతోంది. కర్నాటకలో "గీతాంజలి" తెలుగు, తమిళం ఒకేరోజు విడుదలై, విజయ భేరీ మ్రోగించడం ఎంతైనా అభినందనీయం. నాగార్జున నటించిన "చినబాబు" తమిళ డబ్బింగ్ చిత్రంకూడా త్వరలో విడుదలవబోతోంది.

> మద్రాసు
> సినిమా వార్తలు

తెలుగు, తమిళ 'గీతాంజలి' శతదినోత్సవాలు మద్రాసులో భారీ ఎత్తున జరుగనున్నాయి.

గీతాంజలి, శివ లాంటి చిత్రాలు చూసయినా మన నిర్మాతలలో మార్పురావాలి. పాతా విధిగా ఏదో ఒక చిత్రాన్ని అనవసరమైన వ్యయప్రయాసలతో తీయకుండా దర్శకుని ఆలోచనల్ని ఎన్నుకుని, కొత్త శక్తితో శక్తివంచనలేకుండా కృషిచేయాలి.

పి. చంద్రశేఖర రెడ్డి దర్శకత్వంలో 'పసిడిపంటలు'

గ్రామీణ జీవితాన్ని తెరకెక్కించడంలో నెల్లూరీయుడు పి. చంద్రశేఖరరెడ్డి అందెవేసిన చెయ్యి. ఆయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో చందనా సినీ క్రియేషన్స్ వారు "పసిడిపంటలు" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణ, భానుప్రియ, సత్యనారాయణ, గిరిబాబు గొల్ల

—కొరవ 11వ పేజీలో

కమల్ వంటి పెనిమిటి వుంటే ఎంత మజానో!

కమలహాసన్ మూడు విభిన్నమైన పాత్రలు ధరించిన "విచిత్ర సోదరులు" డబ్బింగ్ చిత్రం 125 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 16న మద్రాసులో విజయోత్సవం జరిగినప్పుడు వాణిశ్రీ ప్రశంసావాక్యాలు కరతాళధ్వనులు అందుకున్నాయి. వివాహానికి ముందు వేదికలపై అతి ముక్తసరిగా మాట్లాడే ఆ కళాభినేత్రి-ఇప్పుడు ఎంతో చాతుర్యంగా మాట్లాడడం ముదావహం. "నేను రాస్తున్న 'నా మనసులో కొన్ని పేజీలు' పుస్తకంలో సావిత్రి, ఎస్. వి. రంగారావు, ఎం. జి. ఆర్., శివాజీగణేశన్ లతోపాటు కమల్‌కు కూడా కొన్ని పేజీలు కేటాయించాను యుక్తవయసులో ఉన్న కన్నెపిల్లలు కమల్‌లాంటి పెనిమిటి లభిస్తే పూర్వజన్మ సుకృతమని, గృహిణులు కమల్‌లాంటి కొడుకు వుంటే ఎంత అదృష్టవంతులమని, అమ్మమ్మలు కమల్‌లాంటి మనవడు వుంటే ఎంత బాగుంటుందని భావిస్తారు కమల హాసన్‌లాంటి హీరోను చూస్తే". "విచిత్ర సోదరులు" చిత్ర దర్శకుడు సింగీతం శ్రీనివాసరావుకి జాతీయ అవార్డు రాక తప్పదని పలువురు వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ★

కె.వి. సుబ్బారెడ్డి

సి. వి. శేషారెడ్డి

కలిచి యానాదిరెడ్డి

నువ్వుల వెంకటరత్నంనాయుడు

డాక్టర్ సుందరరామరెడ్డి

జె కె పోటీతో కాంగ్రెస్‌లో కలవరం!

పల్లిని జె కె పడ్డన్నారు. ఇట జనా ర్ధ రెడ్డి చేయగల్గి చేయనిదంటూ ఏముంది? చేయలేనిపనిని, చేయ లేద ని నిందించడంవల్ల అపార్థాలు ఏర్పడడం తప్ప, ఎవరికి ఏమి వుపయోగం జరుగు తుంది? ఉభయులూ మిత్రులే; ఇద్దరి మధ్యా ఆ అనుబంధం చెడకూడదని మా అభిలాష.

కాంగ్రెస్ వాదుల, అలకకు అసం తృప్తులకు అవకాశమిచ్చిన పరోక్షస్థానం. అల్లూరు; 8 తేది మధ్యాహ్నంవరకు మేన కూడ గోపాలకృష్ణారెడ్డి దీపుడుకళ్ళం ఆశతో, పెలిపోజాలుట్లా కాలుగాలిన పిల్లి లాగా ప్రదక్షిణాలు చేస్తుండినారు. వెంగళ రావుగారు, "నీకెందుకు నేనున్నానుగదా, నామినేషన్ వేసేయ్" అన్నాడట. అది నిజ మనుకుని మేగోటి ఉల్లాసంగా 10కార్లలో అల్లూరుకవెళ్ళి, నామినేషన్ వేసివచ్చాడు. మాటచెప్పిన వెంగళరావుకు ఆ వ్యవహారంలో కమ్యూనిస్టులు పట్టిస్తున్న చెమటను తుడుచుకోవడానికే సమయం చిక్కలేదు. ఈ ముసలివయసులో మేగోటి వెలితి పడ్డాడు; వెంగళరావు ఎంతటి నమ్మక మైన నగలవర్తకుడో తెలిసినవాడు కాబట్టి, పూసల రంగయ్య నామినేషన్‌కు తొందర పడకుండా పడువు నిర్యాకన్నారు.

లెవరున్నారు? అప్పటికే అసెంబ్లీటిక్కెట్ల పంపకం ఫైనలైపోయింది. పాహిమాం, రక్షమాం అని చెన్నారెడ్డి రెండుకాళ్ళు పట్టుకునేసరికి, ఆయన రాపూరు సీటు సమర్పయామి అని వరప్రదానం చేశారు. గంగాధరంగారు తనకాసీటు వచ్చేసిందనే అనుకున్నాడు. నెల్లూరుకు ఫోన్లుచేసి గొప్పగా చెప్పుకున్నాడు. కానీ, అది నువ్వుల వెంకటరత్నంనాయుడు పరమై పోయింది. గంగాధరానికి ఆశాభంగమే మిగిలింది.

కావలిసీటు పూసలరంగయ్యకిప్పించా లని శివశంకర్ ప్రయత్నించారు, సాధ్యం కాలేదు; వెంకటగిరిలో చదలవాడ కృష్ణ మూర్తి కోసం పలుకుబడి ప్రయోగించారు జిల్లాలో ఒక్క బి.సి. అభ్యర్థినైనా ఎంపిక చేయకుంటే కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్ఠకే సందేహాలకు తావుంటుందని దబాయించా

> దీ కోవూరు సహకార పంచదార కర్మాగారము
>
> నెల్లూరు.
>
> Rc. No. SGK/456/89 — Dt. 27-10-1989
>
> ## టెండరు నోటీసు
>
> 1989-90 సీజనుకు ఈ క్రింద తెలుపబడిన పనులను నిర్వహించుటకు లైసెన్సు పొందివున్నవారి వద్దనుండి సీల్డు టెండర్లు ఆహ్వానించబడు చున్నవి.
>
> ### నిర్వహించవలసిన పనులు
>
> 1) క్రొత్త ఖాళీబస్తాలను ఫ్యాక్టరీ స్టోర్సు నుండి పంచదార నింపు స్థలమునకు తెచ్చుట.
> 2) ఫ్యాక్టరీ డ్రయర్ హాలునందు పంచదారను బస్తాలకు నింపుట
> 3) తూకమువేసిన బస్తాలను డ్రయర్ హాలునందు నంబర్లు వేయుటకు వీలుగా వరుసక్రమములో ఉంచుట
> 4) కుట్టిన బస్తాలను డ్రయరు హాలునుండి పంచదార గిడ్డంగికి చేరవేయుట
> 5) పంచదార గిడ్డంగికి చేరవేసిన బస్తాలను 24వరుసలుఎత్తువరకు పట్టీ కట్టుట
> 6) పంచదార బస్తాలను లారీలకు నింపుట
>
> ### - నియమ నిబంధనలు -
>
> 1) పై పనులను నిర్వహించు కూలీలకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ప్రమాదముల బీమా కనీసము రూ. 40,000/-కు ఒక సంవత్సరము నకు ప్రమాదముల బీమా పాలసీ కాండును మేనేజ్‌మెంటు వారికి అంద జేయవలెను.
> 2) టెండరుదారుడు కాంట్రాక్టు లేబరును నియోగించుటకు లైసెన్సు పొంది యుండవలెను. లేదా లైసెన్సు పొందు స్తోమత కల్గిన వాడుగానీ అయి వుండవలెను,
> 3) టెండరుదారుడు కాంట్రాక్టు లేబరుకు ఏదైనా ప్రమాదము సంభవించి నపుడు వర్క్‌మెన్ కాంపెన్సేషన్ అక్ట్ ప్రకారము చెల్లింపవలసిన నష్ట పరిహారము నిమిత్తం ఇన్‌డెమ్నిటీబాండు యాజమాన్యమునకు ఇవ్వవలెను
> 4) కాంట్రాక్టు లేబర్ అక్ట్ మరియు ఎ.పి. కాంట్రాక్టు లేబరు 1971 (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) రూల్స్ 1971 ప్రకారము కాంట్రాక్టు లేబరుకు సంబంధించిన వివిధ రికార్డులను టెండరుదారుడు మెయిన్‌టైన్ చేయవలెను.
> 5) ఈ కాంట్రాక్టు 1989-90 సీజనుకు (జనవరి 90 నుండి డిసెంబరు 90 వరకు) మాత్రమే వర్తించును.
> 6) సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు అవసరమైనపుడు అదనపు పని వారిని నియమించవలెను.
> 7) సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రూ. 10,000/-లు టెండరు అంగీకరించిన వెంటనే ఫ్యాక్టరీకి చెల్లించవలయును. ఈ డిపాజిట్ పై పనులు సక్రమ ముగా నిర్వర్తించని పక్షములో, ఫ్యాక్టరీకి ఏదైనా నష్టము వాటిల్లినపుడు తిరిగి చెల్లింపబడదు.
> 8) ఇ.యం.డి. క్రింద టెండరుదారుడు రూ. 500/-లు (అయిదు వందల రూపాయలు) డి. డి. ద్వారా లేదా క్యాష్ మూలముగా చెల్లించి రసీదు పొందవలయును. రసీదును టెండరుకు జతచేసి పంపవలయును అట్లు లేని టెండర్లు అంగీకరింపబడవు. టెండరుపాటలో నెగ్గనివారికి ఇ.ఎం.డి. సొమ్ము వాపసు చేయబడును.
> 9) టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది 10-11-89 మధ్యాహ్నం 2 గంట లకు అదేదినము 3 గంటలకు టెండర్లు తెరచి పరిశీలించబడును. అవసర మైన సంప్రదింపులకు (నెగోషియేషన్లు) టెండరుదార్లు 3 గంటలకు ఫ్యాక్టరీకి వచ్చియుండవలయును.
>
> -ఎస్. రామగంగిరెడ్డి
>
> అధికార సంచాలకులు

పసల పెంచలయ్య

పట్రా ప్రకాశరావు

కాంగ్రెస్ అధ్యాయం

(6వ పేజీ తరువాయి)

సూళ్ళూరుపేట కాంగ్రెస్ టిక్కెట్ కూడా మూడురోజులలో ముప్పయ్ తిరు గుళ్ళు తిరిగింది. 30 తేది నామినేషన్ల గడువు ఇంకొక గంటలో ముగుస్తుందనగా- పిట్టల కృష్ణయ్యకు శీనయ్యసేన సైన్యాధి పతి శ్రీ చెంగల్‌రెడ్డి నుంచి టెలిగ్రాం వచ్చిందట. ఆయనతోపాటు జోగి మస్తా నయ్య (గూడూరు) సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి (సర్వేపల్లి) కూడా నామి నేషన్లు వేశారు. ఢిల్లీనుంచి నీలాడిషిర్ జనార్దనరెడ్డికి ఫోన్‌చేసి సూళ్ళూరుపేటకు సున్నా చుడుతున్నామని చెప్పిందట కూడా!

నిజానికి అభ్యర్థి శ్రీ పసల పెంచ లయ్యతో సహా, ఎవరూ సూళ్ళూరుపేటను వదిలివేయడానికి దిగులుపడలేదు; గెల్చే గుర్రం కాదనే భావనతో త్యాగానికి సిద్ధ పడ్డారు. కానీ, ఆ తర్వాత ఢిల్లీలో ఏమి జరిగిందోకాని, 2 తేది ఉదయం పెంచ లయ్యకు టిక్కెట్ పత్రం చేరింది. త్రివ్వట తప్పిందని హాయిగా వుండిన పెంచలయ్య ప్రచారానికి పరుగులు పెట్టాడు.

* * *

ఇక నామినేషన్ల పూర్వరంగంలో శ్రీ మాదాసు గంగాధరంగారి జాలి గాథనూ పరామర్శించుకోవలసి వస్తుంది. చెన్నారెడ్డి చెలి కాడుగా తాను కోరిన సీటు తనకుగ్యారంటీ అనే నిశ్చింతతో, రాజంపేటను పంచివుండి నాడు. కానీ, వై. ఎస్. రాజశేఖరరెడ్డి ఢిల్లీలోనే గంగాధరాన్నిపిల్చి, నామినేషన్ వేశావంటే మధ్య వెళ్ళ మెడకు పోవు; నీ శవం ఇంటికివెళ్తుందని మొరటుగా బెదిరించాడట. కడపలో రాజశేఖరరెడ్డిని కాదని, ప్రతిఘటించగలిగిన కాంగ్రెస్‌వాడు లెవరున్నారు?

డటకూడా; అవన్నీ తాటాకుటప్పాళ్ళయి పోయాయి.

78 ఎన్నికలతర్వాత రాజకీయ ప్రవా సానికి వెళ్ళిపోయిన శ్రీ మాదాల జానకిరాం అయ్యప్ప అవతారంతో హఠాత్తుగా ఉదయ గిరిలో ప్రత్యక్షమైనాడు. ఆ యప్ప మహిమకంటే, రాజమోహన్‌రెడ్డి మంచి తనం ఆయన్ను అభ్యర్థిత్వానికుద్ది చేసింది.

ఇదీ స్థూలంగా కాంగ్రెస్ అభ్యర్థులకథా కమామిషు. ఒకటి రెండు నియోజకవర్గా లలో తప్ప - జిల్లాలోని అన్నిచోట్లా కాంగ్రెస్‌పార్టీ, అభ్యర్థుల విషయంలో అభాసు పాలైపోయింది. జిల్లాలో బలహీనా య కత్వం ప్రభావం ఇది. తెలుగుదేశం అధి కారంలోకి వచ్చినవాటినుంచి; నిరుత్సా హంతో నీరసపడిన కార్యకర్తలను ఉత్తేజ పరచి, పార్టీ శిథిలంకాకుండా కాపాడిన జనార్దనరెడ్డి, జె. కె. రెడ్డి వంటివారు. నిన్నటివరకు అధికారం అనుభవించి, అక్కడ అవకాశాలు తగ్గిపోగానే వచ్చి చేరినవారు ఒకరైపోయారు.

జె. కె. స్వతహాగా రాజకీయవాది కాదు కాబట్టి, ఆవేశం అపుకోలేక స్వతంత్రు డుగా పోటీచేశారు; జనార్దనరెడ్డికి ఓర్పు, సహనం ఎక్కువకాబట్టి ఎన్ని అవమానాలు నైనా దిగమ్రింగుతున్నారు, అంతే తేడా! ★

మాదాల జానకిరాం

పువ్వుల్లపల్లి పెంచలయ్య

కరువునిధుల స్వాహా

(6వ పేజీ తరువాయి)

బయటపెట్టింది. ఎస్. ఇ. నారాయణ గారు వెంటనేపత్రికలవారినిపిల్చి, ఇది అసత్యం, అభాండాలని కొట్టిపారేశారు. అయితే ప్రాథమ్యం జమీన్‌రైతు వార్త ఆధారంగా దర్యాప్తుకు ఆదేశించడంతో, మొత్తం కథంతా బయటకు వచ్చింది. స్వాహాపర్వంలో ప్రాథమిక సాక్ష్యాధా రాలు దొరికాయి; సస్పెన్షన్లు చేశారు. దీనంతటికి కథానాయకుడైన రాజగోపాల్ మాత్రం, రిటైర్ కావడంవల్ల నిరపాయ కరంగా బయటపడ్డారు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా — రూ. 75-00

ఆరు నెలలకు — రూ. 40-00

విడిప్రతి రూ. 1-50

మామూలు గరంమసాలా చిత్రం

లంకేశ్వరుడు

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

సినిమా

(9 పేజీ కొరవ)

బాపు దర్శకత్వంలో "కుచేలోపాఖ్యానం"

కళాతపస్వి చిత్రం

చిత్రప్రచారానికి సెన్సార్ బోర్డు

"ప్రేమకోసమై వలలో పడెనే..."

చిత్రహింసల వ్యథ

(9 వ పేజీ కొరవ)

—జోలేంద్ర

ప్రకటన

నెల్లూరు జిల్లా ... 88/4 ... 0.28 ...

నల్లిబోయిన పట్టమ్మ
W/O. మునుస్వామి కసవారెడ్డిపాళెం

నెల్లూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

O S No 274/88

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేదాయపాళెం — వాది

Vs

పి. బాబురెడ్డి మరిద్దరు — ప్రతివాదులు

ప్లాట్ నెం. 9/15 పోలీసు కాలనీ
నెల్లూరు టౌన్

... 29-11-89 ...

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001